సమావేశము - VI
వాల్యూము - 1
నెం. 2

వెల : రూ. 40-00
8 సెప్టెంబర్, 2020
మంగళవారం,
(శక సం. 1942,
భాద్రపద బ. - 6)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ. నెం.

1. సభా సమక్షంలో పెట్టే పత్రం ... 1
2. సభా సమక్షంలో ఉంచే పత్రాలు ... 1
3. భారత మాజీ ప్రధాన మంత్రి శ్రీ పి.వి. నరసింహా రావు శత జయంతి ఉత్సవాలపై చర్చ మరియు ప్రభుత్వ తీర్మానాలు ... 2

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఆరవ సమావేశము – రెండవ రోజు)

మంగళవారము, సెప్టెంబర్ 8, 2020

(సభ ఉ.గం. **11.00** లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

MR. SPEAKER:- Please resume your seats. There are some announcements.

All the Papers included in today's Agenda are deemed to have been laid and placed on the Table of the House.

PAPERS PLACED:

1. A copy of the report on the **'Decisions of the Business Advisory Committee'** taken at its meeting held on 7th September, 2020.

PAPERS LAID:

1. A copy of the report on the Telangana State Private Universities (Establishment and Regulation) (Amendment) Ordinance, 2020 **(Telangana Ordinance No.1 of 2020)**, as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

2. A copy of the Telangana Diaster and Public Health Emergency (Special Provisions) Ordinance, 2020 **(Telangana Ordinance No.2 of 2020),** as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

3. A copy of the Telangana Fiscal Responsibility and Budget Management (Amendment) Ordinance, 2020 **(Telangana Ordinance No.3 of 2020),** as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

4. A copy of the Telangana Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Ordinance, 2020 **(Telangana Ordinance No.4 of 2020),** as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

5. A copy of the **Draft Notification** of Panchayat Raj and Rural Development (GP.FIN) Department for creation of new Gram Panchayat of Anthireddyguda by carving out of the existing Nandigama Gram Panchayat, Ranga Reddy District, proposed to be issued under Section 3 (2) of the Telangana Panchayat Raj Act, 2018 (Act No. 5 of 2018), as required under Section 3 (3) of the Telangana Panchayat Raj Act, 2018.

6. A copy of the **1st Annual Report of the Telangana State Film Development Corporation Limited for the year 2017-18,** as required under Section 394 (2) of the Companies Act, 2013.

7. A copy of the **Audit Report of the Telangana Samagra Shiksha-TSS for the year 2018-19,** as per Para No. 6.1.7 (h) of Manual on Financial Management and Procurement, Department of School Education and Literacy, Minister of Human Resource Development, Government of India.

8. A copy in each of the **Notifications issued in G.O.Rt.No.189, Transport, Roads & Buildings (Tr.I) Department, dated 30th April, 2020 published in Gazette Notification No. 88, dated 30th April, 2020; G.O.Rt.No.292, Transport, Roads and Buildings (TR.I)**

Department, dated 6th July, 2020 published in Gazette Notification No. 140, dated 6th July, 2020 and G.O.Rt.No.351, Transport, Roads and Buildings (Tr.I) Department, dated 6th August, 2020 published in Gazette Notification No. 161-A, dated 6th August, 2020 respectively, for extension of grace period for payment of MV tax for the QE 30.06.2020 upto 31.08.2020, as required under Section 9(2) of the Telangana Motor Vehicles Taxation Act, 1963 (Act No.5 of 1963).

ANNOUNCEMENT

MR. SPEAKER:- I am to announce to the House that I have nominated the following Members to be on the Panel of Chairmen for the VI Session.

(1) Sri Hanmanth Shinde

(2) Sri Manchireddy Kishan Reddy

(3) Sri Dharam Soth Redya Naik

(4) Sri Mohd. Moazam Khan

Government Resolution and Discussion on Centenary Celebrations of Sri P.V. Narasimha Rao, former Prime Minister of India.

MR. SPEAKER:- Now, I request the Hon'ble Chief Minister to move the Government Resolution.

శ్రీ కె. చంద్రశేఖర రావు (గజ్వేల్):- అధ్యక్షా, ఇంత సువిశాలమైన భారతదేశంలో 135 కోట్ల జనాభా ఉండి, ప్రపంచం యొక్క అతిపెద్ద ప్రజాస్వామిక వ్యవస్థకు ప్రధానమంత్రి కాగలిగే అవకాశం చాలా తక్కువ మందికి, చాలా అరుదుగా లభించే గొప్ప అవకాశం. మన తెలంగాణ గడ్డ మీద పుట్టిన ముద్దు బిడ్డ శ్రీ పి.వి నరసింహారావు గారు తన యొక్క వ్యక్తిగత ప్రతిభ ద్వారా, అకుంఠితమైన దీక్ష ద్వారా మంచి కార్యసాధకుడిగా పేరు తెచ్చుకున్నారు. వారు అనేక పదవులను నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా కూడా పని చేశారు. ఆ విషయాలన్నీ తీర్మానంలో చెబుతాను. కాని ప్రధానమంత్రి పదవి అనేది చాలా అరుదుగా దక్కే అవకాశం. వారికి లభించవలసిన మర్యాద కొంత లభించలేదనే బాధ తెలంగాణ బిడ్డలుగా మనందరికీ ఉంది. ఆ వెలితి ఉంది. అందులో సందేహం లేదు. సరే, దానికి బాధ్యులు ఎవరో, మంచివారు ఎవరో, చెడ్డ వారు ఎవరో ఆ విమర్శలకు నేను పోదలచుకోలేదు. వారి శత జయంతి ఉత్సవాలు జరుపుతున్న సందర్భం ఇది. "పివి మన ఠీవి" అని మన తెలంగాణ మొత్తం చెప్పుకుంటున్న సందర్భం. ఈ సందర్భంలో వారికి భారతరత్న బిరుదును ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, తీర్మానాన్ని తమరి అనుమతితో ప్రతిపాదిస్తున్నాను.

అపార రాజనీతిజ్ఞతకు పర్యాయపదంగా నిలిచిన మేధో సంపన్నుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషా కోవిదుడు శ్రీ పి.వి. నరసింహారావు. నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి సంపన్న భారతదేశం రూపొందడానికి బాటలు నిర్మించిన అసాధారణ నేతగా, స్థిత ప్రజ్ఞుడిగా ఆయన చిరకాల కీర్తిని పొందారు. భారత పూర్వ ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు గారి శత జయంతి దేశ చరిత్రలో ఒక విశిష్ట సందర్భం. తెలంగాణ అస్థిత్వ ప్రతీక, ఆత్మ గౌరవ పతాక అయిన పి.వి. నరసింహారావు గారి శత జయంతి ఉత్సవాలను సంవత్సర కాలంపాటు ఘనంగా నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం సంకల్పించింది. 2020 జూన్ 28వ తేదీన పివి జ్ఞాన భూమిలో ఘనంగా ప్రారంభోత్సవాన్ని నిర్వహించింది. ఈ శత జయంతి ఉత్సవాల నిర్వహణ ద్వారా పి.వి. నరసింహారావు గారు దేశానికి చేసిన సేవలను ప్రజలందరూ ఉజ్వలంగా స్మరించుకునేలా చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఆశిస్తున్నది.

ఈరోజు ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఒకటిగా భారతదేశం నిలవడానికి, ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా భారతదేశం పురోగమించడానికి మూల కారకుడు శ్రీ పి.వి. నరసింహారావు. దేశ ప్రధాని పదవిని అధిష్టించిన మొట్టమొదటి దక్షిణ భారతీయుడిగా, తెలంగాణ ముద్దు బిడ్డగా చరిత్ర సృష్టించిన ఘనుడు శ్రీ పి.వి. నరసింహారావు. అందుకే ఇది "పివి మన ఠీవి" అని తెలంగాణ సగర్వంగా చాటుకుంటున్న సందర్భం.

ఆధునిక భారతదేశ చరిత్రను మలుపు తిప్పిన నాయకులు ఇద్దరే ఇద్దరు. ఒకరు స్వాతంత్రానంతరం జవహర్‌లాల్ నెహ్రూ, "మోడరన్ ఇండియా నిర్మాత".

రెండవ వారు పి.వి. నరసింహారావు, "గ్లోబల్ ఇండియా నిర్మాత" గా చరిత్రలో ప్రసిద్ధిగాంచిన విషయం అందరికి తెలుసు. పి.వి. నరసింహారావు ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన సమయంలో దేశం సమస్యల సుడిగుండంలో చిక్కి సతమతమవుతున్నది. దేశ ఆర్థిక స్థితి అధోగతిలో ఉంది.

సోవియట్ అమెరికాల నడుమ ప్రచ్ఛన్న యుద్ధం ముగిసి అమెరికా కేంద్రంగా ఏకధ్రువ ప్రపంచం ఏర్పడుతున్న సంధి కాలంలో అంతర్జాతీయంగా అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కాలానుగుణంగా పరిణామశీలంగా ఆర్థిక దృక్పథంలో మార్పులు తేవాల్సిన ప్రత్యేక పరిస్థితుల నడుమ దేశం నిలబడి ఉన్నది. ఇంకో దిక్కు పంజాబ్‌లో వేర్పాటువాదం బుసలు కొడుతోంది. కశ్మీర్‌లో ఉగ్రవాదులు మారణహోమం కొనసాగిస్తున్నారు. వీటన్నిటితో పాటు మైనారిటీలో ఉన్న ప్రభుత్వానికి సారథ్యం వహిస్తూ రాజకీయ స్థిరత్వాన్ని నెలకొల్పాలి. కాలం విసిరిన ఇన్ని సవాళ్ల నడుమ తనదైన దార్శనికతతో, ధైర్యంగా ముందడుగు వేశారు శ్రీ పి.వి. నరసింహారావు గారు. నూతన ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టి అత్యంత సాహసోపేతంగా వేగంగా, చాకచక్యంగా, సమర్థవంతంగా అమలు చేశారు. రాజకీయాలతో సంబంధం లేని ఆర్థికవేత్త మన్మోహన్‌సింగ్ గారిని ఆర్థిక శాఖా మంత్రిగా నియమించి పివిగారు తన ప్రత్యేకతను చాటుకున్నారు. సరళీకృత విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ గమనాన్నే మార్చేశారు. లైసెన్స్, పర్మిట్ రాజ్‌ను అంతం చేశారు. దేశాభివృద్ధిలో ప్రైవేటురంగం భాగస్వామ్యాన్ని పెంచారు. కూపస్థ మండూకంలా మారిన దేశ ఆర్థిక వ్యవస్థను, ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేశారు. అభివృద్ధి రేటు సున్నా అవుతున్న విపత్కర పరిస్థితి నుంచి, దేశాన్ని బయట పడేసి, ఆర్థిక వ్యవస్థను పట్టాలెక్కించి పరుగులు తీయించారు.

నేడు భారతీయ మేధావులు విదేశాలలో ఉన్నతోద్యోగాలు చేస్తున్నారన్నా, దేశానికి విదేశీ మారక ద్రవ్య నిల్వలు పెద్ద ఎత్తున సమకూరాయన్నా, ఈనాడు దేశానికి ప్రపంచం నలుదిక్కుల నుంచి పెట్టుబడులు తరలి వస్తున్నాయన్నా, స్వదేశీ కంపెనీలు విదేశీ కంపెనీలను కొనే స్థాయికి ఎదిగాయన్నా, ప్రభుత్వ రంగ సంస్థలలో సైతం పోటీతత్వం పెరిగిందన్నా, ప్రైవేటు రంగంలో ఉపాధి పెరిగిందన్నా, సగటు భారతీయుని జీవన శైలి ఎంతో మారిందన్నా వీటన్నిటి వెనకా పి.వి. నరసింహారావు గారి దార్శనికత ఉంది. ఇది అందరూ ఒప్పుకొని తీరాల్సిన సత్యం. శ్రీ పి.వి. నరసింహారావు గారు సంస్కరణలనే వృక్షాలు నాటితే ఈనాడు మనం వాటి ఫలాలు అనుభవిస్తున్నాం.

11.10 ఉ. అందుకే ఆయన నూతన ఆర్థిక విధానాల విధాత, గ్లోబల్ ఇండియాకు రూపశిల్పి.భారతవిదేశాంగ విధానంలో మేలి మలుపులు పీవీ దౌత్యనీతి ఫలితమే. అంతవరకూ సోవియట్ యూనియన్‌తో మాత్రమే సంబంధాలు కలిగిన భారత్‌ను ఒకే ఒక అగ్రరాజ్యమైన అమెరికాకు మిత్రదేశంగా మార్చిన ఘనత పీవీదే. భారత్‌కు వ్యతిరేకంగా, పాకిస్తాన్‌కు అనుకూలంగా ఉండిన నాటి అమెరికా అధ్యక్షుడు క్లింటన్‌ను సుముఖం చేసుకున్నది పీవీ గారి వ్యూహమే. 'లుక్ ఈస్ట్ పాలసీ' ప్రవేశపెట్టి సింగపూర్, మలేషియా, ఇండోనేషియా వంటి "ఏసియన్ టైగర్స్"కి భారత్‌ని చేరువ చేసి వ్యాపారాభివృద్ధికి దోహదం చేసింది పీవీ గారి దూరదృష్టే. ఇప్పుడు ఆ విధానాన్నే 'యాక్ట్ ఈస్ట్ పాలసీ'గా కొనసాగిస్తున్నారు. చైనాతో సరిహద్దు సమస్యను పక్కనపెట్టి, వాణిజ్య సంబంధాలు పెంపొందించుకోవాలని ప్రతిపాదించి, బీజింగ్ వెళ్లి ఒప్పందం కుదుర్చుకుని వచ్చింది పీవీ నరసింహారావు గారే. దాదాపు మూడు దశాబ్దాలు భారత్–చైనా సరిహద్దు ప్రశాంతంగా ఉండటానికి పీవీ గారి దౌత్యమే కారణం. రెండో అణుపరీక్షకి రంగం సిద్ధం చేసిన దక్షత కూడా పీవీ గారికే చెందుతుంది. ఉగ్రవాదుల పీచమణచడంలో సమర్థవంతుడైన పోలీసు అధికారిగా పేరుతెచ్చుకున్న కేపీఎస్ గిల్‌కు సంపూర్ణ మద్ధతు, వ్యూహాత్మకమైన తోడ్పాటు అందించడం ద్వారా పంజాబ్‌లో శాంతిని పునరుద్ధరించారు. కేఆర్ వేణుగోపాల్ వంటి సమర్థులైన అధికారుల సహకారంతో కాశ్మీర్‌లో శాంతి నెలకొల్పగలిగారు. పీవీ గారు భూస్వామ్య కుటుంబంలో పుట్టారు. కానీ ఆయనే భూ సంస్కరణలకు నాంది పలికారు. దేశంలో 1972లో భూ సంస్కరణల చట్టం తెచ్చి, భూ సంస్కరణలను అత్యంత నిజాయితీగా అమలు చెసిన ముఖ్యమంత్రి ఆయన.

భూస్వామ్య వర్గం కన్నెర్రచేసినా లెక్కచేయలేదు. భూగరిష్ట పరిమితి దాటిన వారు భూములు ప్రభుత్వానికి అప్పజెప్పాలనే విధానాన్ని రూపొందించారు. భూ సంస్కరణల స్ఫూర్తికి తనే ఆదర్శంగా నిలవాలని తన స్వంత భూమి 800 ఎకరాలు ప్రభుత్వానికి స్వాధీనం చేశారు. ఆభూమిని 479 మంది లబ్ధిదారులకు అందేలా చూసారు. పీవీ చొరవ వల్లనే తెలంగాణాలో పేదవాళ్లకు భూమి లభించింది. 93శాతానికి పైబడి చిన్న కమతాలున్న రైతుల వ్యవసాయ వ్యవస్థ పివిగారి నేతృత్వంలో జరిగిన భూసంస్కరణల కారణంగానే ఏర్పడ్డది. భూసంస్కరణలను చిత్తశుద్ధితో అమలుచేసినందుకు, ముల్కీ రూల్స్‌ను సమర్థించినందుకు తదనంతరం ఆయనను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించారు. అయినా పీవీ నరసింహారావు గారు చలించలేదు. నిబద్ధతను కోల్పోలేదు.

రాష్ట్రమంత్రిగానూ, కేంద్రమంత్రిగానూ ఏ శాఖ నిర్వహించినా అందులో సంస్కరణలు ప్రవేశపెట్టిన సృజనశీలి. నిత్య సంస్కరణాభిలాషి పీవీ నరసింహారావుగారు అనన్య సామాన్యమైన మేధో సంపత్తి, సామాజిక సమస్యల పట్ల లోతైన అవగాహన ఉన్న పీవీ గారు వివిధ శాఖలలో అనేక అభివృద్ధి కరమైన సంస్కరణలను ప్రవేశపెట్టారు.

రాష్ట్ర విద్యామంత్రిగా గురుకుల పాఠశాలలు ప్రారంభించారు. కేంద్రంలో మానవ వనరుల శాఖ మంత్రిగా నవోదయ పాఠశాలలు నెలకొల్పారు. ఈ విద్యాలయాలు గ్రామీణ విద్యార్థులకు నేటికీ ఉచితంగా ఉన్నత ప్రమాణాల విద్యను అందిస్తున్నాయి. ఈ విద్యాలయాలలో శిక్షణ పొందిన వారెందరో ఉన్నత స్థాయి పదవులు పొందారు. ఉన్నత ఉద్యోగాలలో రాణించారు. నేటికి రాణిస్తున్నారు. ఏడు నుండి పదవ తరగతి వరకు మధ్యన ఉండే తరగతులలో డిటెన్షన్ పద్ధతిని రద్దు చేశారు. పిల్లలు జీతగాళ్లుగా, బాల కార్మికులుగా డ్రాప్‌ఔట్స్‌గా మిగిలిపోతున్నారనే ఉద్దేశంతో మానవీయ కోణంలో ఆలోచించి, ఆయన ఈ సంస్కరణ చేశారు. అన్ని కోర్సుల అకడమిక్ పుస్తకాలన్నీ తెలుగులో లభించాలనే ఉద్దేశంతో తెలుగు అకాడమిని నెలకొల్పారు.

జైళ్ల మంత్రిగా బహిరంగ జైళ్ల విధానం ప్రవేశపెట్టారు. ఖైదీలలో పరివర్తనకు ఓపెన్ జైళ్లు ఉపయోగపడతాయని విశ్వసించిన మానవీయమూర్తి పీవీ గారు.

విదేశాంగ మంత్రిగా ఇజ్రాయెల్‌ను గుర్తించి ఆ దేశంతో ప్రప్రథమంగా దౌత్యసంబంధాలు నెలకొల్పారు. దేశీయాంగ మంత్రిగా, రక్షణ మంత్రిగా విధానపరంగా అనేక కొత్త పుంతలు తొక్కారు.

పీవీ గారి వ్యక్తిత్వం ఒక సహస్రదళపద్మం – అనేక కోణాలున్న సమున్నత వ్యక్తిత్వం. పీవీ బహుభాషా కోవిదుడు, మహోన్నత సాహిత్యవేత్త.

బాలగంగాధర తిలక్, పండిత గోవిందవల్లభ్ పంత్, కే.ఎం. మున్షీ, జవహర్ లాల్ నెహ్రూ వంటి వారి సరసన లెక్కించదగిన అఖండ పాండిత్యం ఉన్నవాడు. తెలుగు, సంస్కృతం, మరాఠీ, కన్నడం ఉర్దూ పర్షియన్ మొదలైన భారతీయ భాషలతో పాటూ ఇంగ్లీష్, ఫ్రెంచ్ వంటి విదేశీ భాషలలోను అనర్ఘళంగా ప్రసంగించగలిగిన మహా పండితుడు.

రాజకీయాలలో మునిగి తేలుతూనే కవి సామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు రచించిన "వేయి పడగలు" అనే కీర్తిగడించిన నవలను హిందీ బాషలోకి సహస్రఫన్ పేరుతో అనుసృజించారు. అందరూ వేయి పడగలు నవలకు పీవీ గారు చేసింది అనువాదం అనుకుంటారు కానీ అది అనుసృజన అని, స్వయంగా విశ్వనాథ సత్యనారాయణ గారే పేర్కొన్నారు. "వేయి పడగలు" నవల అనేక పాత్రలు సన్నివేశాలతో ఒక ఇతిహాసం వలె ఉంటుంది.

క్లిష్టతరమైన ఈ నవలను పీవీ అనుసృజన చేసినతీరు చూస్తే హిందీ నుంచి తెలుగులోకి నేను అనువాదం చేసానా అనేంత గొప్పగా ఉన్నదని" విశ్వనాథ సత్యనారాయణ గారంతటి వారు అంతగా ప్రశంసించారంటే పీవీ గారి పాండిత్యం ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చు. వేయిపడగలు నవలను బ్రిటిష్ సామ్రాజ్యవాదం మీద తిరుగుబాటుగా పీవీ గారు అభివర్ణించారు.

"అబలా జీవితం" అనే మరాఠీ నవలను తెలుగులోకి అనువాదం చేశారు.

తెలంగాణా సాయుధ పోరాటంలో తన అనుభవాలకు అక్షర రూపాన్ని ఇస్తూ 'గొల్ల రామవ్వ' అనే అత్యద్భుతమైన కథ వారు స్వయంగా రాశారు.

ఈ కథలో ఆనాడు తెలంగాణాలో రామన్న వంటి సామాన్యులు చేసిన త్యాగాలను గొప్పగా చిత్రించారు. ఇంకా ఎన్నో కథలు, పద్యాలు, గేయాలూ, నవలికలూ రాశారు. ఆయన ఉపన్యాసాలలో భాషా సాహిత్య పరిమళాలు, గుబాళించేది. ఆయన అసమాన పాండిత్యం అద్భుత తేజస్సుతో ప్రకాశించేది.

విశ్వనాథ సత్యనారాయణగారికి, డా.సి నారాయణ రెడ్డిగారికి జ్ఞానపీఠ పురస్కారాలు లభించడం వెనుక, కాళోజి నారాయణరావు గారికి పద్మవిభూషణ్ బిరుదు రావడం వెనుక పీవీగారి కృషి దాగివుంది. మనవాళ్ల ప్రతిభ జాతీయ స్థాయిలో వెలుగులోకి రావడానికి పీవీ గారే వారధి అయ్యారు.

ఒక చిన్న గ్రామంలో పుట్టి, విద్యార్థి దశలోనే నిజాం రాజుకు వ్యతిరేకంగా ఉద్యమం చేసినందుకు, విశ్వవిద్యాలయం నుంచి బహిష్కరణ చేసినా కూడా పీవీ గారు వెరవలేదు. పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర వెళ్లి నాగపూర్, పుణెలో ఇంటర్, బీఎస్సీ, లా డిగ్రీలలో అత్యున్నత శ్రేణిలో ఉత్తీర్ణుడయారు. ఆనాడు ప్రముఖ న్యాయవాది, గొప్ప రాజకీయవేత్త అయిన బూర్గుల రాంకిషన్‌రావు గారి దగ్గర జూనియర్ లాయర్‌గా ప్రాక్టీస్ మొదలు పెట్టినప్పటికీ పీవీగారు పత్రికా సంపాదకత్వం పట్ల, రామానంద తీర్థ నాయకత్వంలోని స్వతంత్ర పోరాటం పట్లనే మొగ్గు చూపించారు. అద్భుతమైన గ్రహణ మరియు ధారణ శక్తి పీవీగారి సొంతం. పేదల పట్ల సానుభూతి, ప్రయోగశీలత, పార్టీ పట్లా, ఆదర్శాల పట్లా అంకితభావంతో పీవీగారు రాజకీయ ప్రస్థానం సాగించారు. గాంధీ, నెహ్రూల పట్ల ఆరాధనాభావం, అసమాన పాండిత్యం, అసాధారణమైన అభివ్యక్తి, సృజనశీలం ఆయనను ఉన్నత పథంలో నడిపించాయి. ఎన్నో శిఖరాలు ఎక్కించాయి. 1991లో ఎన్నికలలో పోటీ చేయకుండా హైదరాబాద్ తిరిగి రావడానికి సిద్ధంగా ఉండిన పీవీ గారు రాజీవ్ గాంధీ దారుణ హత్యానంతరం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులై, దేశ ప్రధానిగా సర్వోన్నతమైన పదవిని అదిష్టించారు.

ప్రధానిగా భారత దేశాన్ని ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో అసమానమైన ప్రతిభతో పాటూ, విమర్శలకు వెరవని సాహసాన్ని ప్రదర్శించారు. అటువంటి మహనీయుడికి, తెలంగాణ ముద్దుబిడ్డకు, ప్రపంచమేధావికి, బహుభాషావేత్తకు, అపర చాణిక్యుడికి, ప్రగతిశీలికి, సంపన్న భారత నిర్మాతకు, జాతిరత్నమై భాసిల్లిన నాయకునికి మరణానంతరం 'భారత రత్న' పురస్కారం ఇచ్చి భారత జాతి తనను తాను గౌరవించుకోవాలి. ఇప్పటికే ఆలస్యం అయింది. పీవీగారి శతజయంతి ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్న ఈ సందర్భంలో, వచ్చే పార్లమెంట్ సమావేశాలలో 'భారత రత్న' ప్రకటించడం సముచితంగా ఉంటుంది. Speaker Sir, with your kind permission, I beg to move that :

"తెలంగాణ బిడ్డ, దక్షిణాదినుంచి తొలిసారి ప్రధాన మంత్రి పదవికి ఎన్నికైన రాజనీతిజ్ఞుడు, నూతన ఆర్థిక సంస్కరణల సారథి, అరుదైన దౌత్యనీతి కోవిదులు, బహుభాషానేత్త, దేశప్రగతికి ఉజ్వలమైన దారులు నిర్మించిన మహోన్నత దార్శనికుడు, భారత రాజకీయాలలో మేరునగధీరుడు, అసాధారణ ప్రజ్ఞాశాలి శ్రీ పాములపర్తి వెంకట నరసింహారావుగారికి మరణానంతరం భారతరత్న పురస్కారం ఆయన శతజయంతి ఉత్సవాల సందర్భంగా ప్రకటించాలని, పార్లమెంట్ ప్రాంగణంలో ఆ మహనీయుని విగ్రహాన్ని, చిత్తరువునూ ప్రతిష్టించాలనీ, హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయానికి పీవీ నరసింహారావుగారి పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నది."

MR. SPEAKER:- Resolution moved.

11.20 ఉ. **శ్రీ కె. చంద్రశేఖర రావు:-** నేను ఇంతకు ముందు వివరించినట్లుగా శ్రీ పి.వి.నర్సింహారావు గారు దేశానికి, మన రాష్ట్రానికి అనేక సేవలు చేశారు. సుదీర్ఘ కాలంపాటు శాసన సభ్యునిగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా, భాషావేత్తగా అనేక సేవలు అందించారు. కాబట్టి వారి తైలవర్ణ చిత్రపటాన్ని మన శాసనసభలో కూడా వారి గౌరవానికి తగిన రీతిలో తమరు ప్రతిష్టింప చేయాలని, ఆ సందర్భంగా మమల్నందరినీ ఆహ్వానించి ఘనమైన ఫంక్షన్ నిర్వహించాలని వినయపూర్వకంగా తమరిని అభ్యర్థిస్తున్నాను. తమరు ఆ మేరకు ప్రకటిస్తారని, తమరి ప్రకటన కోసం ఆశిస్తూ నేను విరమిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభా నాయకులు, గౌరవ ముఖ్యమంత్రి గారు సూచించిన విధంగా భారత మాజీ ప్రధానమంత్రి శ్రీ పి.వి. నర్సింహారావు గారి తైలవర్ణ చిత్ర పటాన్ని శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరుగుతుంది, దానికి అంగీకరించడం జరిగింది.

గౌరవ సభ్యులందరికీ ముందుగా నా విజ్ఞప్తి. అన్ని పార్టీల వారికి నా సూచన. సభలో ఆయా పార్టీల సభ్యుల సంఖ్య/ బలాబలాలను బట్టి సమయాన్ని కేటాయించడం జరుగుతుంది. ఆ విధంగా కేటాయించిన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సభ్యులకు నా విజ్ఞప్తి. ఏ పార్టీ వారికైనా దానికి మించి సమయం ఇవ్వడం కుదరదు. కాబట్టి దయచేసి ఛైర్‌కు సహకరించవలసిందిగా గౌరవ సభ్యులందరికీ నాయొక్క విజ్ఞప్తి. దీనికి సంబంధించి బులిటెన్ కూడా ఇష్యూ చేశాం. గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారు మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర):- అధ్యక్షా, భారత మాజీ ప్రధానమంత్రి శ్రీ పి.వి. నర్సింహారావుగారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా వారికి భారతరత్న పురస్కారాన్ని ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టినందుకు కాంగ్రెస్ పార్టీ పక్షాన అభినందనలు తెలియజేస్తూ, మేము సంపూర్ణంగా ఈ తీర్మానానికి మద్దతు ప్రకటిస్తున్నాం. అదే విధంగా మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

తత్వవేత్తలు ఉత్తమ పాలకులు, తత్వవేత్తల పాలనలోనే న్యాయం, ధర్మం సమతుల్యంగా ఉంటాయని మహానుభావుడు ప్లాటో చెప్పారు. అలాగే భావోద్వేగాలకు అనుకూలంగానో, వ్యతిరేకంగానో కాకుండా వాటిని అర్థం చేసుకొని పాలన చేసే వ్యక్తి గొప్ప నాయకుడు కాగలడని చాణక్యుడు చెప్పారు. ఈ రెండు లక్షణాలను పుణికిపుచ్చుకొని ఈ దేశాన్ని పాలించిన గొప్ప నాయకుడు శ్రీ పాములపర్తి వెంకట నర్సింహారావు గారు. శ్రీ పి.వి. నర్సింహారావు గారు ఒక తత్వవేత్త, ఆర్థికవేత్త, అభ్యుదయవాది, విద్యావేత్త, మొత్తానికి ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి. దేశ ఆర్థిక పరిస్థితులు గాడి తప్పుతున్న ప్రతి సందర్భంలో కూడా ఈ దేశంలో మనకు గుర్తుకొచ్చేది శ్రీ పి. వి. నర్సింహారావు గారి ఆర్థిక సంస్కరణలే. దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నపుడు, చివరికి బంగారాన్ని సైతం కుదువబెట్టి మనుగడ సాధించలేని పరిస్థితుల్లో ఈ దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించే విధంగా శ్రీ పి.వి. నర్సింహారావు గారు ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి ఈ దేశాన్ని కాపాడినటువంటి విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

శ్రీ పి.వి.నర్సింహారావు గారు ప్రధానమంత్రిగా ఉన్నపుడు క్ష్మీర్ తీవ్రవాదులు ప్రముఖులను అపహరించిన సందర్భంలో తీవ్రవాదుల డిమాండ్లకు తలొగ్గకుండా ఆ ప్రముఖులను విడిపించిన ఘనత ఆయనకే దక్కుతుంది. శ్రీ పి. వి. నర్సింహారావు గారు ఇజ్రాయిల్‌తో దౌత్య సంబంధాలు, ఆగ్నేసియా దేశాలతో సంబంధాలు పెంచుకోవడమే గాకుండా మెరుగుపరుచుకొని, మన ప్రక్కన ఉన్న చైనా, ఇరాన్‌లతో సంబంధాలు పెంచుకొని ఈ దేశ ఫారెన్ అఫైర్స్‌లో ఒక గొప్ప సూచికను ఈ దేశానికి అందించారు. వాజ్‌పేయి గారి హయాంలో జరిగిన అణు పరీక్షల కార్యక్రమం కూడా ఆనాడు ప్రధానమంత్రిగా ఉన్న శ్రీ పి. వి. నర్సింహారావు గారే మొదలు పెట్టారని విషయాన్ని సాక్షాత్తు వాజ్‌పేయి గారు చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవాలి. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా, లుక్ ఈస్ట్ అనే పాలసీతో భారత వాణిజ్యాన్ని తూర్పు ఆసియా దేశాలతో సంబంధాలను పెంచి వాణిజ్య సంబంధాలను మెరుగుపరచారు

(బెల్)

సార్, నేను ఇప్పుడే మొదలుపెట్టాను.

మిస్టర్ స్పీకర్:- ఇప్పటికే నాలుగు నిమిషాలు పూర్తయింది. Please, see the Bulletin. దయచేసి సహకరించండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సార్, దీంట్లో నేనేమీ అల్లరి చేయడం లేదు. మీకు సహకరించకపోవడం ఏముంటుంది? ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టిన తీర్మానం మీద

మాట్లాడుతున్నాను. శ్రీ పి. వి. నర్సింహారావు గారి హయాములో జాతీయ మానవ హక్కుల సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. జాతీయ మైనారిటీ కమిషన్‌ను వారు ప్రధానిగా ఉన్నపుడు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలి. 1992లో జాతీయ మహిళా కమిషన్‌ను ఏర్పాటు చేశారు. 1995లో దివ్యాంగుల కోసం ఒక చట్టాన్ని తీసుకొచ్చి వారికి ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించిన గొప్ప నాయకుడు శ్రీ పి.వి. నర్సింహారావు గారు. దేశంలో ఉన్న బలహీన వర్గాల కోసం నేషనల్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఈ దేశంలో ఉన్న బలహీన వర్గాలు ఆర్థికంగా ఎదగడానికి అవకాశం కల్పించారు. అటువంటి పి.వి. నర్సింహారావు గారు మన రాష్ట్రంలో ముఖ్యంగా కోర్ తెలంగాణ అయిన నర్సంపేట మండలం, లకినేపల్లి గ్రామం..

(బెల్)

సార్, నేను కూర్చుంటాను, వారు చెప్పిన దాన్ని ఓకె చేయండి. థ్యాంక్యూ సార్.

శ్రీ కె.తారక రామారావు (సిరిసిల్ల):- అధ్యక్షా, గౌరవనీయులు, మహానుభావులు, భారత మాజీ ప్రధానమంత్రి, పెద్దలు శ్రీ పి.వి. నర్సింహారావు గారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా పి. వి. నర్సింహారావు గారి స్థాయికి తగిన విధంగా, వారి అద్భుత పనితీరుకు తగిన విధంగా, తెలంగాణ జాతి ఔన్నత్యాన్ని భారతదేశం మొత్తం సమున్నతంగా గౌరవించే విధంగా, భారత ప్రభుత్వం పి. వి. నర్సింహారావు గారికి భారతరత్న అవార్డు ఇవ్వాలని కోరడంతోబాటు ఇంకా వివిధ కార్యక్రమాలు చేయాలనే తలంపుతో ఏదైతే గౌరవ ముఖ్యమంత్రి గారు తీర్మానం ప్రవేశపెట్టారో దాన్ని నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను.

గౌరవనీయులు, పెద్దలు ముఖ్యమంత్రిగారు తెలంగాణ ఉద్యమ సమయంలో ఎప్పుడూ ఒక మాట చెబుతుండేవారు. తెలంగాణ పోరాటమన్నది ఆస్తుల కోసం పోరాటం కాదు, అస్థిత్వం కోసం ఆరాటమనే మాట పదే పదే వారు మాకు తెలంగాణ ఉద్యమ సమయంలో బహిరంగ వేదికల ద్వారా, అంతర్గత వేదికల ద్వారా ఎన్నోసార్లు గుర్తు చేసే వారు. ఇంగ్లీషులో ఒక సామెత ఉంది. History gets written by victor, అంటే యుద్ధంలో గెలిచిన వాడే చరిత్రను వ్రాస్తాడని అర్థం . మొన్నటి జూన్ రెండు నాటికి తెలంగాణ రాష్ట్రఏర్పాటు జరిగి ఆరు సంవత్సరాలు పూర్తయిన తర్వాత ఒక్క పి.వి. నర్సింహారావు గారు మాత్రమే కాదు, తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన వైతాళికులు, మరుగున పడిన, కాదు అధ్యక్షా, మరుగున పడేయబడ్డ మహానుభావులు ఎంతోమందిని గుర్తించి, గౌరవించి, సంస్కారవంతంగా వారి కోసం అద్భుతమైన కార్యక్రమాలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి, ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందనే మాట విజ్ఞప్తి చేస్తున్నాను.

حیات لے کے چلو، کائنات لے کے چلو
چلو تو چلو، سارے زمانہ کو ساتھ لے کے چلو

అని చెప్పిన మగ్దుం మొయిద్దీన్ గారు, సంత్ సేవాలాల్ మహారాజ్‌గారు, ఈశ్వరీభాయిగారు, సురవరం ప్రతాప్‌రెడ్డి గారు, ప్రజాకవి కాళోజి నారాయణరావు గారు, దొడ్డి కొమరయ్య గారు, చాకలి ఐలమ్మ గారు, పైడి జయరాజ్ గారు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారు లాంటి ఎంతో మంది మహానుభావుల జయంతులను, వర్ధంతులను, దాదాపు 25 రకాల కార్యక్రమాలను గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి ఆలోచన మేరకు గౌరవ మంత్రివర్యులు శ్రీనివాస్‌గౌడ్ గారి నేతృత్వంలో మన తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్న విషయాన్ని ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. అలాంటి మహానుభావులను తలచుకోవడమంటే, వారిని గౌరవించుకోవడమంటే, వారి స్ఫూర్తిని భవిష్యత్ తరాలలో నింపడమంటే తెలంగాణ జాతి తనను తాను గౌరవించుకున్నట్లవుతుందనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి గారు శ్రీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు వారికి మనస్ఫూర్తిగా అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

వ్యక్తిగతంగా పి. వి. నర్సింహారావు గారి గురించి మొట్టమొదటిసారిగా విన్నది నా చిన్నతనంలో. చిన్నతనంలో

నేను మా అమ్మమ్మ, తాతయ్య గార్లతో వారి ఊర్లో చాలా కాలం గడిపాను.

11.30 ఉ. మా అమ్మమ్మ, తాత గార్ల ఊరు కుదురుపాక, ప్రస్తుతం బోయినపల్లి మండలం పూర్వపు కరీంనగర్ జిల్లా. ప్రస్తుత సిరిసిల్ల జిల్లాలో కుదురుపాక అనే గ్రామంలో మా తాతగారు అయిన జోగినపల్లి కేశవరావు గారు, వీరు కూడా స్వాతంత్ర సమరయోధుడు. ఆయన జీవితాంతం స్వాతంత్ర్య సమరయోధుడి పెన్షన్ తీసుకున్నారు, ఆ తరువాత మా అమ్మమ్మ గారికి కూడా ఆ పెన్షన్ వచ్చింది. మా తాతగారు స్వాతంత్ర్య సమరయోధుడు కాబట్టి అప్పట్లో రాజకీయాలలో నేరుగా ప్రవేశం ఉండేది కాబట్టి వారికి పి.వి.నరసింహారావు గారితో చాలా దగ్గరి సంబంధాలు ఉండేవి. పూర్వపు కరీంనగర్ జిల్లాలో కలిసిమెలిసి పనిచేసిన సందర్భం. కుదురుపాకలోని మా తాతగారి ఇంట్లో ఒకపెద్ద ఫోటో ఫ్రేమ్ ఉండేది. ఆ ఫోటోలో పి.వి.నరసింహారావు గారు, గుల్జారీలాల్ నందాగార్లతోబాటు మా తాత గారి ఫోటో ఉండేది. నాకు అప్పుడు 10 సంవత్సరాలకంటే తక్కువ వయసు ఉన్నప్పుడే ఆ ఫోటోను చూసి ఈ ఫోటోలో ఉన్నది ఎవరని మా తాతగారిని అడిగితే ఇతను పి.వి.నరసింహారావు, చాలా గొప్పవాడు, తెలంగాణలో భూ సంస్కరణలు తెచ్చిన చాలా పెద్ద మనిషి, తెలంగాణ నుంచి ఎదిగి వచ్చిన ఒక రాజకీయ చైతన్య దీపిక పి.వి.నరసింహారావు గారని నాకు అర్థమై కాని వయసులోనే ఆయన గురించి మొట్టమొదటిసారి విన్నాను. కానీ సమైక్యవాదుల పాలనలో అంటే గత ప్రభుత్వాల పాలనలో ఇలాంటి ఎంతో మంది మహానుభావులను మరుగున పడేయడమే కాకుండా వారికి ఇవ్వాల్సిన గౌరవం కానీ వారిపట్ల వ్యవహరించాల్సిన సంస్కారవంతమైన ఆలోచన గాని ఎన్నడూ చేయలేదనేది నిర్వివాదం. చరిత్ర ఎవరు దాచేస్తే దాగదనేది నిర్వివాదం. అలాంటి మహానుభావులను ఈరోజు గౌరవించుకోవడమంటే తప్పకుండా తెలంగాణ రాష్ట్రం, తెలంగాణ ప్రజలు తనను తాను గౌరవించుకుంటుందనే ఉద్దేశంతోనే గౌరవ ముఖ్యమంత్రి గారు ఈరోజు కేవలం రాష్ట్రంలోనే కాదు తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో అంతర్జాతీయంగా 51 దేశాలలో పి.వి.నరసింహ్మారావు గారి శత జయంతి ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించబడుతున్నాయని ఈ సందర్భంగా తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

పి.వి.నరసింహారావు గారు నర్సంపేట నియోజకవర్గంలోని లకినేపల్లి గ్రామంలో పుట్టి వంగర గ్రామంలో పెరిగి పల్లె నుంచి ఢిల్లీ పీఠం దాకా ఎదిగిన ఒక మహా మేధావి. పి.వి.నరసింహారావు గారి శత జయంతి ఉత్సవాల ఆరంభ వేడుకలో కేసీఆర్ గారు చెప్పినట్లుగా పి.వి.గారిని అర్థం చేసుకోవాలంటే 360 డిగ్రీల కోణంలో ఉన్న పర్సనాలిటి ఆయనది కాబట్టి అన్ని రకాలుగా ఆలోచించాలి, అన్ని రకాలుగా అధ్యయనం చేయాలని చెప్పారు. అంత గొప్ప బహుముఖ ప్రజ్ఞాశాలి. వారు బహుభాషా కోవిధుడు, రాజకీయ చతురుడు, అపర చాణుక్యుడు, ఇంకా చెప్పాలంటే ఆబ్జెక్టివ్స్ సరిపోవు. అంత గొప్ప పర్సనాలిటీ పి.వి. నరసింహారావు గారిది. సాంస్కృతికంగా చూసినా, అణువాదకుడుగా చూసినా ఒక అద్భుతమైన నాయకుడు. అన్నింటికి మించి గొప్ప సంస్కరణశీలి. ఎక్కడ ఏ రంగంలో తనకు బాధ్యత ఇచ్చినా ఆ రంగంలో అద్భుతమైన సంస్కరణలు తీసుకొచ్చి ప్రజల కోసం ఆలోచించిన మహానుభావుడు పి.వి.నరసింహ్మారావు గారు.

రాష్ట్రముఖ్యమంత్రిగా పి.వి.నరసింహారావు గారు ఎవరూ చేయని సాహసాన్ని చేసి ఆనాడు భూ సంస్కరణలు అమలు చేయడమే కాకుండా తన స్వంత ఇంటి నుంచే సంస్కరణల అమలును మొదలుపెట్టి ప్రస్తుత మంథని నియోజక వర్గం ప్రాంతంలో 800 ఎకరాల తన భూమిని 470 మంది పేదలకు భూమిని పంపిణీ చేసిన మహానుభావుడు పి.వి.నరసింహారావు గారు. తాను విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కొత్తగా రెసిడెన్షియల్ పాఠశాలలు పెట్టినా, నవోదయలాంటి రెసిడెన్షియల్ పాఠశాలలు పెట్టినా అవి కూడా పి.వి.నరసింహారావు గారి హయాంలో తీసుకొచ్చిన ఒక అద్భుతమైన సంస్కరణ అని చెప్పాలి. చివరికి జైళ్ల శాఖ మంత్రిగా అవకాశం వస్తే అందులో కూడా సంస్కరణలు తీసుకొచ్చి ఓపెన్ జైలు విధానాన్ని తీసుకొచ్చి ఖైదీలలో కూడా పరివర్తన కోసం కృషి చేసిన మహానుభావుడు పి.వి.నరసింహారావు గారు.

పి.వి. నరసింహారావు గారు అంటే ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు, ప్రస్తుతం భారతదేశం గ్లోబలైజేషన్, ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్ మాట వింటున్నామంటే దానికి ఆధ్యుడు పి.వి.నరసింహ్మారావు గారు అని చెప్పుకుంటాము. కానీ వీటితోబాటు ఎన్నో రకాల సంస్కరణలు రాజ్యాంగంలో 73, 74కు సవరణలు తీసుకొచ్చి, అధికరణాన్ని సవరించి స్థానిక ప్రభుత్వాల అవి గ్రామ పంచాయతీలు గానీ నగర పాలికలు గానీ మునిసిపాలిటీలు గానీ వారికి స్వపరిపాలనా ఫలాలు అందాలి, అట్టడుగు స్థాయికి ఫలాలు అందాలంటే స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే ఆలోచన చేసింది కూడా పి.వి.నర్సింహారావు గారనే విషయాన్ని నేను గుర్తు చేస్తున్నాను. వీటితోబాటు బలహీన వర్గాలకు OBC రిజర్వేషన్‌లను కూడా పి.వి.నరసింహారావు గారు తీసుకొచ్చారు. ఒక్క మన రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఇందాక గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా అంతర్జాతీయంగా ఎన్నో దేశాలలో పి.వి.నరసింహారావు గారి ఔన్నత్యాన్ని కొనియాడుతూ తెలంగాణ ప్రభుత్వం చాలా కార్యక్రమాలు చేస్తున్న విషయం కూడా మరొకసారి నేను ఉటంకిస్తూ ఈ సందర్భంగా వారికి దక్కాల్సిన గౌరవం గతంలో దక్కలేదనే మాట కూడా నిర్వివాదం. కానీ వాటిలోని రాజకీయపరమైన అంశాల్లోకి నేను వెళ్లకుండా ఒక మహానుభావుడిని సంస్మరించుకున్న క్రమంలో ఇప్పటికైనా ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత జాతీయ రాజకీయ వ్యవస్థ ఏదైతే ఉన్నదో పి.వి.నరసింహారావు గారి ఔన్నత్యాన్ని, వారి గొప్పతనాన్ని ఈ దేశానికి వారు చేసిన కాంట్రిబ్యూషన్‌ను సగర్వంగా గుర్తించి తప్పకుండా సమున్నతంగా వారిని గౌరవించి భారతరత్న బిరుదుతో గౌరవించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిపాదించిన తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఒక్క ముక్కలో చెప్పాలంటే తెలంగాణ జాతి సామూహిక జ్ఞాన ప్రతీక పి.వి.నరసింహారావు గారు. తెలంగాణ వంటి పాలనా చతురతకు పతాక పి.వి.నరసింహారావు గారు. పట్వారీ నుంచి ప్రధానమంత్రి వరకు ఎదిగిన స్ఫూర్తి ప్రధాత పి.వి.నరసింహారావు గారు. పల్లె నుంచి ఢిల్లీ దాక విస్తరించిన చైతన్య విధాత పి.వి.నరసింహారావు గారు. మన ముఖ్యమంత్రి గారి మాటలో చెప్పాలంటే పి.వి వంన రి.వి. అలాంటి పి.వి.నరసింహారావు గారి శత జయంతి ఉత్సవాలను నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, మద్ధతిస్తూ వారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదించే దిశగా అన్ని రాజకీయ పక్షాలు ఈ విషయానికి సంబంధించి కలిసి రావాలని విజ్ఞప్తి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు సభాపతి గారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ట్రెజరీ బెంచ్ సభ్యులు మరియు మిగతా సభ్యులందరూ సమయ పాలన పాటించండి. ఎందుకంటే సభ్యులెవరికీ ఒక్క నిమిషం కూడా అదనంగా సమయం ఇవ్వడానికి వీలుపడదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఒక నిమిషం అవకాశమివ్వండి.

మిస్టర్ స్పీకర్:- భట్టి గారూ, మీరు ఒక నిమషంలో కంక్లూడ్ చేయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- గౌరవ సభాపతి గారికి నమస్కారాలు. సభలో పి.వి.నరసింహారావు గారిపైన తీర్మానం పెట్టారు, మేం మద్ధతిచ్చి మాట్లాడుతున్నాం. మేం ఎక్కడా సభను తప్పు పట్టడం గానీ లేదంటే వేరే రకంగా గానీ మాట్లాడటం లేదు. కానీ మీరు పదేపదే ఈ రకంగా ఇన్‌సల్ట్ చేస్తూ హ్యుమిలియేట్ చేయడం కరెక్ట్ కాదు. దానివల్ల నాకు వచ్చే నష్టమేం లేదు గానీ సభ హుందాతనానికి భంగం కలుగుతుంది.

SRI K.TARAKA RAMA RAO:- Speaker Sir, I strongly object this comment of Hon'ble Member. భట్టి గారు సభాపతి గారిని ఉద్దేశించి మాట్లాడుతూ మమ్మల్ని హ్యుమిలియేట్ చేస్తున్నారని అన్నారు. దయచేసి ఆ మాటను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. సభాపతి గారు మిమ్మల్ని హ్యుమిలియేట్ చేయలేదు. ఈరోజు ఉదయం స్పష్టంగా శాసనసభ కార్యదర్శి గారు ఒక బులెటిన్ విడుదల చేసిన దాని ప్రకారం సభ్యుల బలాబలాలను, సంఖ్యను బట్టి సమయాన్ని కేటాయించామనే మాటను హ్యుమిలియేట్ చేస్తున్నారని అన్నారు. సభాపతి

గారు మిమ్మల్ని ఏ రకంగా హ్యుమిలియేట్ చేయలేదు. ఎవరైనా హ్యుమిలియేట్ చేశారంటే అది ప్రజలు చేశారు. మీకు ప్రజలు సంఖ్యను ఇవ్వలేదంటే దానికి ఎవరూ ఏమీ చేయలేరు. కాబట్టి ఆ మాట ఉపసంహరించుకోవాలని నేను గౌరవ సభ్యులను కోరుతున్నాను. Casting aspersions on the Speaker Chair is not appropriate, (Addressing the Hon'ble Member) you have also worked as Deputy Speaker. భట్టి విక్రమార్క గారూ ఈ రకంగా దురుద్దేశాలు ఆహ్వానించడం, సభాపతి గారిని నిందించడం మంచి సంస్కారం కాదు, సంస్కారవంతమైన పద్ధతి కాదు. సభ్యుల బలాబలాలను బట్టి సమయం కేటాయిస్తారు తప్ప సభాపతి గారి నిర్ణయం కాదు. వారిని ఈ రకంగా అవమానకరంగా మాట్లాడిన మాటలను ఉపసంహరించుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- భట్టి గారూ కంక్లూడ్ చేయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, 1921లో లకినేపల్లి గ్రామం నర్సంపేట మండలం రుక్మాబాయి, సీతారామారావు దంపతులకు జన్మించిన పి.వి.నరసింహారావు గారు ఆ తదుపరి చిన్నతనంలోనే కరీంనగర్ జిల్లా, భీమ దేవరపల్లి వంగర గ్రామానికి దత్తతకు వెళ్లి అప్పటి నుంచి పాములపర్తి వెంకట నరసింహారావుగా వారు గుర్తింపు పొందారు.

11.40 ఉ. ఆ తదుపరి సమయంలో వారు విద్యార్థి దశలో ఉండి, 1938లో రాష్ట్రకాంగ్రెస్‌లో చేరి ఆనాటి నిజాం ప్రభుత్వం నిషేధించినటువంటి వందేమాతరం గీతాన్ని పాడి, వారి స్వాతంత్ర్య కాంక్షను వ్యక్తపరచి ఆనాడు కాంగ్రెస్ పార్టీ హయాంలో ఉన్నటువంటి మహానుభావులు శ్రీ రామానంద తీర్థ, శ్రీ బూర్గుల రామకృష్ణ రావు, శ్రీ జమలాపురం కేశవరావు గారి నాయకత్వంలో పని చేసి మొట్టమొదటిసారి పెద్ద ఎత్తున ఈ ప్రాంత విమోచన కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుడు శ్రీ పి.వి. నర్సింహారావు గారు. ఆ తదుపరి క్రమంలో దేశానికి స్వాతంత్ర్యం రావడం, రాష్ట్ర విముక్తి జరగడం 1957లో మొదటిసారి.....

మిస్టర్ స్పీకర్:- సండ్ర వెంకట వీరయ్య గారు..... భట్టి గారు మీరు ముగించమంటే ముగించడం లేదు. సమయం లేదు. You have asked me to give one minute, I gave you two minutes but still you are not concluding. ముగించకుండా చైర్‌ను పట్టుకొని మాట్లాడుతుంటారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- చైర్‌ను పట్టుకొని మాట్లాడటం లేదు సార్. నేను పి.వి. నర్సింహారావు గురించే మాట్లాడుతున్నాను. శ్రీ పి.వి. నర్సింహారావు గారు ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆనాటి ప్రధానమంత్రి గారు శ్రీమతి ఇందిరా గాంధీ గారు తీసుకువచ్చిన భూసంస్కరణలను అమలు చేస్తున్న క్రమంలో వారు వారి పదవిని కూడా కోల్పోయారు. అయినప్పటికి కూడా మొక్కవోని దీక్షతో ఈ దేశంలో అటువంటి సంస్కరణలు అమలు చేయాలనే ప్రయత్నం చేసుకొంటూ పోయారు. శ్రీమతి ఇందిరా గాంధీ గారు వారిని కేంద్ర మంత్రిగా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీగా చేసి ఆ తదుపరి ఈ దేశానికి ప్రధానమంత్రిగా చేయడానికి శ్రీమతి సోనియాగాంధీ గారు వారిపై ప్రత్యేకమైన దృష్టిసారించి వారిని దేశ ప్రధానిగా చేసి, ఆ ప్రధాని పదవి ద్వారా ఈ దేశానికి ఒక గొప్ప పి.వి. నరసింహా రావు గారిని అందించిన ఘనత శ్రీమతి సోనియా గాంధీ గారిది, ఈ కాంగ్రెస్ పార్టీది. అటువంటి కాంగ్రెస్ పార్టీని, నాయకత్వాన్ని అభినందిస్తూ అంతటి గొప్ప నాయకుడిని ఈ దేశానికి ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ దేశంలో తీసుకువచ్చిన అనేక సంస్కరణలకు వారు ఆరాధ్యుడు కాబట్టి, మన ప్రాంతం నుండి ఈ దేశానికి, దేశ ప్రధానిగా నాయకత్వం వహించినటువంటి గొప్ప నాయకుడు కాబట్టి, వారికి భారతరత్న ఇవ్వాలని, ఇవ్వడానికి ఈ సభ చేసిన తీర్మానాన్ని అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి సంబంధించినటువంటి సి.ఎల్.పి.గా మేము సంపూర్ణమైనటువంటి మద్దతునిస్తూ తీర్మానాన్ని పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి):- అధ్యక్షా, ప్రపంచ దేశాలు గర్వించదగిన గొప్ప నేత, తెలుగుతేజం, తెలంగాణ ముద్దుబిడ్డ శ్రీ పి.వి. నర్సింహారావు గారికి

భారతరత్న ఇవ్వాలని ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానానికి సంపూర్ణ మద్దతునిస్తూ, అంతటి గొప్ప నాయకుడికి దక్కాల్సిన గౌరవం వారి మరణాంతరం దక్కలేదనేది దేశ ప్రజల హృదయాల్లో ఉన్నది. ఈనాటి తరానికి వారి యొక్కగొప్ప సంస్కరణలు, మానవీయ కోణం, ఏ శాఖలో ఉన్నా వారు తీసుకువచ్చిన సంస్కరణలని ఒక తెలంగాణాలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో కూడా తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి గారు తీసుకుంటున్న కార్యక్రమాల వల్ల వారి గొప్ప సంస్కరణల విధానం అందరికీ తెలుస్తున్న సందర్భంగా శ్రీ పి.వి. నర్సింహారావు గారికి భారత ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని కోరుతూ, ముఖ్యమంత్రి గారి స్ఫూర్తితో మా సత్తుపల్లిలో జరిపిన పి.వి. గారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొంతమంది పెద్దలు మాట్లాడుతూ సత్తుపల్లిలో ఏర్పాటైన స్మృతివనానికి శ్రీ పి.వి. నర్సింహారావు గారి పేరు పెట్టాలని కోరారు. దాంతో సత్తుపల్లిలో నాలుగు ఎకరాల్లో ఏర్పాటవుతున్న స్మృతి వనానికి కూడా శ్రీ పి.వి. నర్సింహారావు స్మృతి వనంగా గౌరవ ముఖ్యమంత్రి గారి స్ఫూర్తితో పేరు పెడుతున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తూ, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను.

శ్రీమతి సత్యవతి రాథోడ్ :- అధ్యక్షా, ప్రపంచమే గర్వించదగ్గ తెలంగాణ రాష్ట్ర ముద్దుబిడ్డ పూర్వ ప్రధాని స్వర్గీయ శ్రీ పి.వి. నర్సింహారావు గారికి భారతరత్న ఇవ్వాలని ఈ సభలో ప్రవేశపెట్టిన తీర్మాణానికి సంపూర్ణ మద్దతునిస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలో ఒకసామాన్య కుటుంబంలో పుట్టిన నేను, ఒక గిరిజన మహిళ అయినటువంటి నేను ఈ రాష్ట్ర మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి ఈరోజుకి సంవత్సర కాలం పూర్తయింది. మాకు వెన్నంటి ఉండి, మద్దతునిస్తూ ముందుకు నడిపిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి గారికి ఈ సందర్భంగా నేను పాదాభివందనాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ పి.వి. నర్సింహారావు గారు వరంగల్ ఉమ్మడి జిల్లాలో పుట్టిన బిడ్డగా దేశం గర్వించదగ్గ గొప్ప మేధావి, పరిపాలనాదక్షులు, బహుభాషా కోవిదులు, సంస్కరణలకు ఆధ్యులు తాను వరంగల్ జిల్లాలో పుట్టడం, వరంగల్ జిల్లా బిడ్డలుగా నిజంగా మేమందరం చాలా గర్వంగా భావిస్తూ ఈరోజు వారి గురించి మాట్లాడే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నాను.

వరంగల్ జిల్లా, నర్సంపేట మండలంలోని, లక్నేపల్లి గ్రామమైనటువంటి చిన్న కుగ్రామంలో పుట్టినటువంటి శ్రీ పి.వి. నర్సింహారావు గారు ప్రపంచ వ్యాప్తంగా పేరు గడించి దక్షిణ భారతం నుండి అందరూ చెప్పుకోదగ్గ నాయకుల్లో ఒకరిగా దేశాన్ని చాలా సమర్థవంతంగా పాలించి ఇంతటి గొప్ప పేరు తెచ్చుకోవడం వారు పడిన కష్టానికి లేకపోతే వారు తీసుకువచ్చిన సంస్కరణలకు, ఆరోజు వారు ఎవరికోసమైతే అంత నిజాయితీతో కష్టపడ్డారో వారు గుర్తించనప్పటికీ, గౌరవ ముఖ్యమంత్రి గారు గుర్తించి వారి శతజయంతి ఉత్సవాలను సంవత్సర కాలం జరపడం అనేది చాలా అదృష్టం.

శ్రీ పి.వి. నర్సింహారావు గారి బాల్యం మొత్తం కూడా హన్మకొండలో జరిగింది, మెట్రిక్యులేషన్ కూడా హన్మకొండలోనే పూర్తి చేశారు. హన్మకొండ పార్లమెంట్ స్థానం నుండి ప్రాతినిద్యం వహించి ఆ ప్రాంతానికి ఎనలేని సేవ చేశారు. వారు 18 భాషలు మాట్లాడేవారని మనం చెప్పుకుంటున్నాం, అందులో 14 జాతీయ భాషలే అయితే, మిగతావి ప్రాంతీయ భాషలుగా ఉన్నాయి. మా చిన్నప్పుడు వారు ముఖ్యమంత్రిగా ఉండి మహబూబాబాద్ ప్రాంతానికి సందర్శనగా వచ్చినప్పుడు అక్కడ ఏర్పాటు చేసిన సభలో వారు గిరిజనులను ఉద్దేశించి లంబాడి భాషలో మాట్లాడి, వాళ్లను పలకరించి, వాళ్ల యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది. మేము రాజకీయాల్లోకి వచ్చిన కొత్తలో వారిగురించి అందరూ చెప్పుకునే వారు. గోండు గానీ, లంబాడీ భాషలో చాలా బాగా మాట్లాడి ప్రజలందరినీ మెప్పించిన గొప్ప మేధావి శ్రీ పి.వి. నర్సింహారావు గారు.

అలాగే, వారు ఒక మారుమూల గ్రామం నుండి వచ్చినా, గౌరవ ముఖ్యమంత్రి గారు అన్నట్లు పట్వారీ నుండి

ప్రధానమంత్రి వరకు రాజకీయంగా ఈ దేశానికి ఎనలేని సేవ చేశారు వారు. కేంద్ర రాజకీయాల్లో ఏ పదవి చేపట్టినా, ఆ పదవికి వన్నె తెచ్చిన నాయకులు శ్రీ పి.వి. నర్సింహారావు గారు. అటువంటి నాయకుడికి గతంలో నిజంగా అనుకున్న గుర్తింపు, గౌరవం దక్కలేదనేది మనందరికీ తెలుసు. కానీ ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు వారికి సముచితమైన గౌరవాన్ని ఇవ్వాలి, వారు చేసిన సేవలు, వారి స్ఫూర్తిని భావితరాలందరికీ తెలియజెప్పే విధంగా ఒక ఏడాదిపాటు ఈ శతజయంతి ఉత్సవాలను నిర్వహించడం అనేది చాలా స్ఫూర్తిదాయకం.

సంస్కరణలతో పాటు దేశం, రాష్ట్రాలు ఎలా ఉండాలనేది ఆరోజే వారు భావించారు. వారు ప్రధానిగా ఉన్నప్పుడు వరంగల్ రోడ్ల వెడల్పు కార్యక్రమం జరుగుతున్నప్పుడు మా విలువైన భూములు, ఆస్తులు పోతున్నాయని ఆ ప్రాంత నాయకులు కొంతమంది ఢిల్లీలో వారిని కలవడానికి వెళ్లినప్పుడు, అందరూ రెండు రోజులు ఢిల్లీ పర్యటించండి తరువాత మీతో మాట్లాడుతానని పి.వి. నర్సింహారావు గారు వారితో చెప్పడం జరిగింది. రెండు రోజులు తరువాత వారితో సవావేశమై ఢిల్లీ ఎలా ఉందని అడుగగా – చాలా బ్రహ్మాండంగా ఉంది, రోడ్లన్నీ చాలా విశాలంగా ఉన్నాయని చెప్పడం జరిగిందంటా, దాంతో వరంగల్ ఆవిధంగా ఉంటే తప్పా అని వారికి అర్థం అయ్యేవిధంగా పి.వి. నర్సింహారావు గారు చెప్పడం జరిగింది. అంటే, ఎవరినీ నొప్పించక, వారిని మెప్పించి అలా ఆరోజే వరంగల్ రోడ్లన్నీ చాలా చక్కగా బాగు చేసుకునే అవకాశం కల్పించిన గొప్ప నాయకుడు శ్రీ పి.వి. నర్సింహారావు గారు.

11.50 ఉ. అనేక మంది దళిత బిడ్డలు, గిరిజన బిడ్డలు నవోదయ పాఠశాలలు లేదా గురుకుల పాఠశాలల్లో చదువుకుని, ఉన్నతమైన అవకాశాలు పొందుతూ, వారు ఈ రోజు ఎంతో ఎత్తుకు ఎదుగుతున్నారు అంటే దానికి పునాది పి.వి.నరసింహారావుగారు. తెలుగు భాష పట్ల వారికి అపారమైన అభిమానం, గౌరవం ఉన్నాయి. దానికి ప్రతీకే తెలుగు అకాడమీ. నేను ఈ తీర్మానాన్ని బలపరుస్తూ, వారికి భారతరత్న ఇవ్వాలని వరంగల్ బిడ్డగా నేను మనస్ఫూర్తిగా కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు.

(JANAB T.RAJA SINGH, GOSHAMAHAL CONSTITUENCY) جناب ٹی راجا سنگھ

جناب اسپیکر صاحب! پی وی نرسمہا راؤ صاحب کی صد سالہ تقاریب منانے اور ان کو بھارت رتن ایوارڈ دلانے کی اسپیکر صاحب کے ذریعہ جو قرارداد ایم صاحب نے پیش کی ہے اس کے لئے میں سی ایم صاحب کا دل سے شکریہ ادا کرتا ہوں اور اس کی تائید بھی کرتا ہوں۔ ویسے تو پی وی نرسمہا راؤ صاحب کے بارے میں بولنے کے لئے بہت کچھ ہے لیکن وقت کی پابندی ہے۔ وہ بھارت کے نویں وزیر اعظم تھے۔ انہوں نے 1991ء سے 1996ء تک بحیثیت وزیر اعظم بہت ہی اچھا کام کیا۔ انہوں نے تلنگانہ ریاست سے وزیر اعظم بن کر تلنگانہ ریاست کی عزت بڑھائی۔ ساتھ ہی ساتھ وہ ایک ایسی شخصیت تھے جنہوں نے ملک و سماج اور ہر مذہب کے لئے کام کیا۔ وہ ہندو، مسلم، سکھ، عیسائی، ہر مذہب کے ماننے والے کو ساتھ لے کر چلنے والے ایک عظیم وزیر اعظم کی شکل میں ظاہر ہوئے۔ اسی طرح نظام کے دور میں انہوں نے عثمانیہ یونیورسٹی میں وندے ماترم کا نعرہ لگایا تھا جس کی وجہ سے انہیں عثمانیہ یونیورسٹی سے معطل کیا گیا تھا۔ انہوں نے ملک کے ایک وفادار اور بہادر سپاہی کے طور پر بہت ہی اچھا کام کیا اور کافی نام کمایا۔ کشمیر سے لے کر کنیا کماری تک اور کنیا کماری سے لے کر ایودھیا تک انہوں نے بہت ہی قابل تعریف کام کئے۔ اسپیکر صاحب! آپ نے مجھے پی وی نرسمہا راؤ صاحب کے بارے میں بولنے کا موقع دیا ہے اس کے لئے میں آپ کا دل سے شکریہ ادا کرتا ہوں اور سی ایم صاحب کا بھی دل سے شکریہ ادا کرتا ہوں جنہوں نے ان کی صد سالہ تقاریب منانے اور ان کو بھارت رتن ایوارڈ دلانے کی تجویز رکھی ہے۔ میں اپنی پارٹی کی جانب سے اس کی مکمل تائید کرتا ہوں۔ شکریہ۔

శ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్):– తెలంగాణ బిడ్డ, గొప్ప రాజనీతిజ్ఞుడు , బహుభాషావేత్త అయిన పి.వి. నరసింహారావు గారికి భారతరత్న ఇవ్వాలనే ముఖ్యమంత్రిగారి తీర్మానాన్ని నేను మనస్ఫూర్తిగా బలపరస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఈ ప్రతిపాదన చేసినప్పుడు నాకు చాలా సంతోషం కలిగింది. ఎందుకంటే పి.వి. గారికి నాకు చాలా అనుబంధం ఉంది. నేను ఇంజనీరింగ్ చదివేటప్పుడు అంటే 1984లో వారు రాంటెక్‌లో ఎం.పి.గా ఉన్నారు. మా మామయ్యగారి స్నేహితుడు పి.వి. నరసింహారావుగారి దగ్గరకు వెళ్లి, నా ఇంజనీరింగ్ సీటు గురించి చెప్పినప్పుడు, పి.వి.గారు వెంటనే ఒక కాగితం మీద ఇతనికి ఇంజనీరింగ్ సీటు ఇవ్వగలరు అని రాసిచ్చారు. అందువల్ల డబ్బులు కూడా

కట్టకుండా నాకు ఇంజనీరింగ్ సీటు లభించింది. తరువాత సంవత్సరంలో 18 వేల రూపాయలు కట్టమని అడిగితే, మళ్లీ మేము పి.వి.గారి దగ్గరకు వెళ్లాము. అప్పుడు వారు ఒక మాట అన్నారు. వెనుకబడిన తరగతుల బిడ్డ ఇతను. వారిలో చదువుకునేదే తక్కువ. వారికి డబ్బు చెల్లించే స్థోమత ఉండదు అని భావించి, మరల ఒక కాగితం రాసిచ్చారు. అప్పుడు కూడా నేను ఒక్క రూపాయి కూడా చెల్లించవలసిన అవసరం రాలేదు. 1986 నుండి 1991 వరకు చదువుకుని, నేను ఇంజనీరింగు పూర్తి చేశాను. వారు ప్రధాన మంత్రి అయిన తరువాత 1991లో నేను వారిని ఒకసారి కలిసే అవకాశం లభించింది. వారు చాలా సంతోషం వ్యక్తం చేశారు.

ఈరోజు పి.వి. నరసింహారావుగారు తెలంగాణ బిడ్డగా మనకు గర్వకారణం. అందుకే మన గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణ బిడ్డకు సముచిత గౌరవం దక్కాలని, పార్టీలకు అతీతంగా వారికి శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ సమాజం యొత్తం వారికి కృతజ్ఞతలు తెలుపుకోవలసి ఉందని నేను భావిస్తున్నాను. నేను గౌరవ ముఖ్యమంత్రిగారి ఒక విజ్ఞప్తి చేయదలచుకున్నాను. పి.వి.గారి బాల్యం అంతా వంగరలో జరిగింది. ఆ ప్రాంత ప్రజలు సాగునీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. గౌరెల్లి ప్రాజెక్టు ద్వారా ఆ ప్రాంతానికి సాగునీరు ప్రతిపాదిస్తూ, 1991లో వరద కాల్వకు శంకుస్థాపన చేసినప్పుడు వారు ఎంతో సంతోషపడ్డారు. కాని ఆ విధంగా నీళ్లు రాలేదు. వారి కలను నిజం చేస్తూ, నేడు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు తీసుకొచ్చి, గౌరెల్లి ప్రాజెక్టు ద్వారా 8 టిఎంసిల నీటిని తరలించడం ద్వారా, త్వరలో వంగరకు నీళ్లు రాబోతున్నందున అక్కడి ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే గౌరవ పి.వి. నరసింహారావుగారు కన్న కలను నేడు మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు నిజం చేస్తున్నారు. మారుమూల ప్రాంతాలకు కూడా కాళేశ్వరం జలాలు పంపుతున్నారు కాబట్టి మన కేసీఆర్‌గారికి నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

చివరగా ఒక విషయం చెప్పదలచుకున్నాను. కరీంనగర్‌లో పి.వి.గారి బాల్యం గడిచింది. కాబట్టి కరీంనగర్ నుండి వరంగల్‌కు వెళ్లే ఆ రహదారికి పి.వి. నరసింహారావుగారి పేరు పెట్టాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాను. ఎందుకంటే కరీంనగర్ జిల్లాతో పి.వి.గారికి మంచి అనుబంధం ఉంది కాబట్టి వరంగల్-కరీంనగర్ రహదారికి పి.వి. నరసింహారావుగారి పేరు పెట్టడం సముచితంగా ఉంటుందని మరొకసారి వారికి విజ్ఞప్తి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి (నర్సంపేట):- అధ్యక్షా, మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ పి.వి.నరసింహారావు గారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా భావించి, వారికి భారతరత్న ఇవ్వాలని ఎంతో పెద్ద హృదయంతో మన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని నేను పూర్తిగా బలపరస్తున్నాను. మా నియోజకవర్గమైన నర్సంపేట రూరల్ మండలం, లక్నేపల్లి గ్రామంలో జూన్ 28వ తేదీ, 1921వ సంవత్సరంలో జన్మించారు. ఇది మా నర్సంపేటకే గర్వకారణంగా భావిస్తాను. ఈ విషయం పి.వి.గారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా కేసీఆర్‌గారు చేపట్టిన కార్యక్రమాల వల్లనే తెరపైకి వచ్చి, ప్రాచుర్యంలోకి రావడం అనేది ఒక రకంగా బాధాకరమే. ఎందుకంటే అంత గొప్ప బహు భాషా ప్రజ్ఞాశాలి, పల్లెలో పుట్టి, ఢిల్లీ పీఠమెక్కి, అంతర్జాతీయ ఖ్యాతి గడించి, తెలంగాణ పేరును ప్రపంచానికి చాటిచెప్పిన మహనేత. లక్నేపల్లి గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా వారి జయంతి, వర్ధంతికి సంబంధించిన కార్యక్రమాలను మేము చేపట్టడం జరుగుతున్నది. అది కూడా రాజకీయాలను పక్కకు పెట్టి. మా నియోజకవర్గ బిడ్డగా వారిని మేము గౌరవించుకోవాలని చెప్పి ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి దృష్టికి తీసుకువెళ్లినప్పుడు, వారు అందుకు వెంటనే అంగీకరిస్తూ, తెలంగాణ బిడ్డకు ఆ గౌరవం దక్కాల్సిందే అన్నారు. వారి సూచనల మేరకు ట్రస్టు ద్వారా ఈ కార్యక్రమాలు చేస్తున్నాము.

ఇంతకుముందు పెద్దలు భట్టి విక్రమార్కగారు మాట్లాడుతూ వారు లక్నేపల్లిలో జన్మించారు, తరువాత వంగరకు సీతారామారావుగారింటికి దత్తత వచ్చారు అని చెప్పారు. కాని అది నిజం కాదు. లక్నేపల్లి అనేది వారి అమ్మమ్మగారి గ్రామం. పి.వి.గారు అక్కడ జన్మించారు.

వద్దిరాజు మాణిక్యరావుగారు, శ్యామలాదేవిగార్ల కూతురు మన పి.వి.గారి అమ్మగారు. తొలి కాన్పు అంటే సాధారణంగా తల్లిగారింట్లోనే జరుగుతుంది. ఆ విషయం మనందరికీ తెలిసిందే. ఆ తరువాత వారి తండ్రిగారి గ్రామం అయినటువంటి వంగర కాబట్టి, తన పినతండ్రిగారికి దత్తత వెళ్లడం జరిగింది.

ఇటీవల మన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు లక్నేపల్లిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరచాలని నిర్ణయం తీసుకోవడం స్వాగతించడమే కాదు, ఎంతో అభినందనీయం. మా నర్సంపేట గడ్డకి ఇది చాలా సంతోషకరమైన విషయంగా భావిస్తున్నాను. మా వరంగల్ జిల్లాకి ఇదొక గర్వకారణం అని తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా పి.వి.గారి జననం నుండి విద్య వరకు, రాజకీయ ప్రవేశం చూసినా, వరంగల్ జిల్లా ప్రజలతో మొదటినుంచి సత్సంబంధాలు కలిగి ఉన్నారు. వారు సోషలిస్టా, డెమాక్రటిస్టా అనే చర్చ జరిగిన సందర్భం కూడా ఉంది. అసెంబ్లీ వేదికగా ఒక మాట చెప్పవచ్చు. వారు ఒక భూస్వామ్య కుటుంబంలో పుట్టినా, ఆనాడే భూసంస్కరణలకు నాంది పలికిన మహానేత గౌరవనీయులు శ్రీ పి.వి.నరసింహారావుగారు. 29 లక్షల ఎకరాలు భూ సంస్కరణల ద్వారా పేదవారి చేతికి భూమి రావడం మామూలు విషయం కాదు. తెలంగాణలో దాదాపు 93 శాతం చిన్న, సన్నకారు రైతులే ఉన్నారన్న విషయం గుర్తు చేస్తూ, ఒక మాట చెప్పాచ్చు.

12.00 మ. ఏ మాటకి ఆ మాట మాట్లాడాలంటే, ఈరోజు సరైన గౌరవం దక్కుతుంది. ఈనాటి తెలంగాణ శాసనసభలో పి.వి. నరసింహారావుగారి గురించి మాటాడ్లుకోవడం అనేది గౌరవ ముఖ్యమంత్రిగారి గొప్ప మనసుకు, మన బిడ్డలను మనం కాపాడుకోవాలనే పరిపాలనా దక్షతకు నిదర్శనం. ఆనాడు టిఆర్ఎస్ ప్రారంభ దశలో పి.వి. నరసింహారావుగారు మరణించిన వార్త తెలిసిన తరువాత ఢిల్లీలో వారికి అంత్యక్రియలు చేసే పరిస్థితి లేదని తెలిసినప్పుడు లకినేపల్లి ప్రజలు, వారి కుటుంబ సభ్యులు, వరంగల్ జిల్లా ప్రజలందరం కంట తడి పెట్టామనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. నేను రాజకీయాలు మాట్లాడడంలేదు. పి.వి. నరసింహారావుగారు ఇంత పెద్ద మేధావి అని అందరూ తలుస్తున్న సందర్భంగా వారి అంత్యక్రియలు ఢిల్లీలో జరగని సంఘటన ఈరోజు మరొక్కసారి ప్రపంచానికి తెలియాల్సిన అవసరం ఉంది. వారు చనిపోయి ఇన్ని సంవత్సరాలు గడిచిపోయినా ఆ విధంగా ఎందుకు జరిగిందనే విషయాల పట్ల ఇప్పటి వరకు చర్చ జరగలేదు. కానీ, వారి మరణానంతరం జరిగిన సందర్భాలను ఈ సభ దృష్టికి తీసుకురావడం నా బాధ్యతగా భావిస్తున్నాను. వారు జన్మించిన గడ్డకు నేను శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు వారి గురించి నేను మాట్లాడకపోతే తప్పు అవుతుంది.

పి.వి. నరసింహారావుగారు పుట్టుక నుండి చావు వరకు ఒకే రాజకీయ పార్టీలో కొనసాగారు. కానీ, వారికి కనీసం నివాళులు కూడా అర్పించే పరిస్థితి లేకుండా ఏఐసిసి కార్యాలయం లోపలికి కూడా వారి పార్థివ దేహాన్ని తీసుకుని వెళ్లకుండా అవమానం జరిగింది. తెలంగాణ బిడ్డ కాబట్టి, పార్థివ దేహాన్ని హైదరాబాదు నగరానికి తీసుకుని వచ్చి వారి అంత్యక్రియలు జరిపించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. వారు ఏ రాజకీయ పార్టీలో ఉండి సేవ చేశారో, ఆ రాజకీయ పార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వం కూడా ఢిల్లీలో గానీ, హైదరాబాదులో గానీ జరిగిన పరిణామాలను ఒక్కసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. నేనెవరినీ విమర్శించడంలేదు.

మట్టి పనికైనా ఇంటివాడే ఉండాలని కేసీఆర్‌గారు ఎప్పుడూ నాకు చెబుతూ ఉంటారు. వారు చెప్పిన మాట యువ్మాటికీ వాస్తవం. ఈరోజు తెలంగాణ రాష్ట్రం సాధించుకుని, కేసీఆర్‌గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కాబట్టే, పి.వి. నరసింహారావుగారి శత జయంతి ఉత్సవాల గురించి కేసీఆర్‌గారు మాత్రమే మాట్లాడగలిగారు. ఈనాడు రాష్ట్రం సాధించుకోకపోతే, కేసీఆర్‌గారు యుఖ్యమంత్రిగా లేకుంటే, పి.వి. నరసింహారావుగారి చరిత్ర ఎటు పోయేదనే విషయాన్ని అందరూ ఆలోచించాలని తెలియజేస్తున్నాను. లకినేపల్లి చాలా వెనుకబడిన గ్రామం. లకినేపల్లి గ్రామాన్ని టూరిజం

సెంటర్‌గా అభివృద్ధి చేస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ గ్రామాన్ని టూరిజం సెంటర్‌గా చేయడానికి ప్రభుత్వ స్థలాలను గుర్తించడం జరిగింది. కన్వెన్షన్ కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అవకాశాన్ని బట్టి, మినీ ట్యాంక్‌బండ్ కూడా ఏర్పాటు చేయాలని, లకినేపల్లి ఎర్స్టువైల్ గ్రామాన్ని సంపూర్ణ అభివృద్ధి చేసి పి.వి. నరసింహారావుగారి పేరు నిలబెట్టాలని, వారి శిలా విగ్రహాన్ని కూడా లకినేపల్లి గ్రామంలో ఏర్పాటు చేయాలని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

డా. టి. రాజయ్య (స్టేషన్ ఘన్‌పూర్) :- అధ్యక్షా, ఈరోజు ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానం భారతదేశం మొత్తం హర్షించే విధంగా ఉంది. పి.వి. నరసింహారావుగారికి భారతరత్న బిరుదును ఇవ్వాలని, పార్లమెంటు ఆవరణలో ఆయన విగ్రహాన్ని స్థాపించాలని, పార్లమెంటు హాల్‌లో వారి చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు ప్రతిపాదించిన ప్రతిపాదనను స్వాగతిస్తూ, బలపరుస్తున్నాను. పి.వి. నరసింహారావుగారు యావత్ తెలంగాణ ముద్దు బిడ్డగా, దక్షిణ తెలంగాణలో మొదటి ప్రధానిగా వారు చేసిన సేవలకు, సంస్కరణలకు మూల పురుషుడుగా, ఇండియన్ ఎకానమీ గురించి పి.వి. నరసింహారావుగారికి ముందు తరువాత అని మాట్లాడుకునే విధంగా అనేక సంస్కరణలు తీసుకువచ్చిన విషయం అందరికీ తెలుసు. అటువంటి మహానుభావుడు నా నియోజకవర్గంలోనే ఓనమాలు దిద్దారు. వంగరకు దగ్గరలో ఉన్న నూతనంగా ఏర్పడ్డ వేలేరు మండలంలో 2వతరగతి మధ్య నుండి 4 తరగతి వరకు వారి అక్క దగ్గర ఉండి చదువుకోవడం జరిగింది. పి.వి. నరసింహారావుగారు ప్రధాన మంత్రి అయినప్పుడు అక్కడ బ్రహ్మాండంగా వేడుకలు చేసుకోడం జరిగింది. అంతే కాకుండా 1984 సంవత్సరంలో పార్లమెంటుకు పోటీ చేసిన సమయంలో మొట్టమొదటిసారిగా నేను వారిని చూడడం జరిగింది. ఎస్సీ కాలనీలోని ఒక పశువుల పాకలో నియోజకవర్గ ప్రచార సభ ఏర్పాటు చేయడం జరిగింది. అంత నిరాడంబరంగా వారు ప్రచారంలో పాల్గొనేవారు. వంగర మరియు లకినేపల్లి గ్రామాలను అభివృద్ధి చేయాలని, ఈ మధ్య కాలంలో టూరిజం మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌గారు మా నియోజకవర్గానికి వచ్చినప్పుడు గుర్తు చేయడం జరిగింది. వారు చదివిన ప్రాథమిక పాఠశాలను సందర్శించి కేంద్రీయ స్థాయిలో లేక రాష్ట్రీయ స్థాయిలో ఒక విద్యాలయాన్ని ఆ ప్రాంతంలో నెలకొల్పే ఆలోచన చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాను. వారు చేసిన సేవల గురించి ఇప్పటికే అనేక మంది ప్రస్తావించారు. మన ప్రియతమ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుగారు పి.వి. నరసింహారావుగారి శత దినోత్సవ వేడుకలను ప్రకటించినప్పుడు వంగర, కరీంనగర్, వరంగల్, హైదరాబాదు, న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో వారి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. కేసీఆర్‌గారి ఆశీస్సులతో 2014 సంవత్సరంలో జవహర్‌లాల్ స్టేడియం దగ్గర పి.వి. నరసింహారావుగారి విగ్రహాన్ని హనుమకొండలో ప్రతిష్టించడం జరిగింది. ప్రతి సంవత్సరం మేము అక్కడ వేడుకలను జరుపుకుంటున్నాము. దానికి ధీటుగా మరొక విగ్రహాన్ని ప్రతిష్టించడం చాలా సంతోషకరమైన విషయం. కాకతీయ విశ్వవిద్యాలయంలో పి.వి. రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయలనే ప్రతిపాదన ఉంది. రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను. తెలుగు అకాడమీకి పి.వి. నరసింహారావుగారి పేరు పెట్టాలని ప్రతిపాదనలు వచ్చాయి. ఆ విషయాన్ని కూడా పరిశీలించాలని కోరుతున్నాను. ఇంత చరిత్ర ఉన్న పి.వి. నరసింహారావుగారి పేరు మీద ఒక మ్యూజియం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మనం చేసిన ప్రతిపాదనలతోబాటు వారి పేరు మీద ఒక స్టాంపును కూడా విడుదల చేయాలని చెప్పుకోవడం జరిగింది. ఈ ప్రతిపాదనలన్నీ పూర్తి చేసి భారతదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలు గుర్తించే స్థాయికి మన బిడ్డను మనం గౌరవించుకుని కేంద్ర ప్రభుత్వం ద్వారా భారతరత్న బిరుదు వచ్చే వరకు రాజకీయ పార్టీలకు అతీతంగా మనమందరం ప్రయత్నించాలని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు (మంథని) :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన పి.వి. నరసింహారావుగారి

శత జయంతి ఉత్సవాల తీర్మానం సందర్భంగా మన రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేయాలని, గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్టు అన్ని కార్యక్రమాలు సజావుగా జరగాలని, కేంద్ర ప్రభుత్వం కూడా అదే విధంగా స్పందించాలని ఆశిస్తూ, వారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

12.10 మ. ఒక గొప్ప ఆర్థిక సంస్కరణల ఆద్యుడుగా, పదవులకు వన్నె తెచ్చిన మహనీయుడుగా, ఎన్ని కష్టాలు వచ్చినా తలవంచని ధీశాలిగా మన దేశంలోనే ఒక సాంకేతిక విప్లవం తీసుకుని వచ్చిన రాజీవ్‌గాంధీ గారితో మమేకమై స్వాగతించిన వ్యక్తిగా ఒక పాలిగాడ్‌గా, దశభాషా కోవిదుడిగా, సాహితీ సాంస్కృతిక సంపన్నుడుగా, నిగర్విగా మన తెలుగు బిడ్డగా, తెలంగాణ బిడ్డగా ప్రత్యేకంగా రాజకీయ పునాదులు వేసిన మంథని ముద్దు బిడ్డగా పి.వి. నరసింహారావుగారిని ఈ రోజు స్మరిస్తున్నాము. భూసంస్కరణలు, ఆర్థిక సంస్కరణల గురించి ఇంతకు ముందే గౌరవ మంత్రివర్యులు చెప్పారు. పి.వి.నరసింహారావుగారు రాష్ట్రమంత్రిగా ఉన్నప్పుడు అనేక సంస్కరణలు ఏ విధంగా తీసుకుని రావడం జరిగిందో అనే విషయాన్ని మరొక్కసారి ప్రజలకు తెలియజేశారు.

నాలుగు మార్లు మంథని నియోజకవర్గం నుంచి శాసనసభ్యుడుగా ఎన్నికై వివిధ హోదాలలో రాష్ట్ర ప్రజలకు, మంథని నియోజకవర్గ ప్రజలకు సేవలందించిన మహనీయమైన వ్యక్తి పి.వి.నరసింహారావుగారు. రాజకీయాలలో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో తనకంటూ ప్రత్యేకమైన ముద్రవేసుకున్న పాములపర్తి వెంకట నరసింహారావుగారు గొప్ప తత్వవేత్తగా ఇంతకు ముందు మన సోదరులు చెప్పినట్లు అనేక సంస్కరణలకు ఆద్యం పోశారు.

అతివాద, మితవాద రాజకీయ అంశాలు వచ్చినప్పుడు రాజకీయ గురువా లేకుంటే వారికి సంబంధించిన ప్రొఫెషనల్ గురువును పాటివ్వాలా అనే ఆలోచన చేసినప్పుడు అతివాద రాజకీయానికి సంబంధించి అప్పటి నిజాం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా సిద్ధాంత పరంగా రామానంద తీర్థ గారి శిష్యరికంలో పెరిగిన మహనీయుడు. స్టేట్ కాంగ్రెస్ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర మోంచి 1951వ సంవత్సరం నుంచి వారు మరణించే వరకు కూడా ఒక కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా, నాయకుడుగా, ప్రధానమంత్రిగా సోనియాగాంధీ గారి నిర్ణయం తప్పు కాదు అని ఈరోజు సంస్కరణలకు ఆద్యం పోయడం జరిగింది. నేను ఒక ఉదాహరణ చెబుతాను. 1991వ సంత్సరం ఫిబ్రవరి, 19వ తేదీనాడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఒక నిర్ణయం చేసింది. ఈ క్లోజ్డ్ ఎకానమీని ఓపెన్ ఎకానమీగా చేయాలని నిర్ణయం చేసిన దానికి అనుగుణంగా పి.వి.నరసింహారావుగారు తీసుకున్న నిర్ణయాలకు అందరూ మద్దతు తెలిపారు. ఒక సంతోషకరమైన విషయం చెబుతాను. బిజెపి.పార్టీ శాసనసభ్యులు కూడా లేచి 1991-1996వరకు పి.వి.నరసింహారావుగారు చేసిన పనిని బాగుందని చెప్పడం జరిగింది. 1991వ సంతవ్సరంలో నో కాన్ఫిడెన్స్ మోషన్ ప్రవేశపెట్టినప్పుడు నేషనల్ ఫ్రంట్ అండ్ కమ్యూనిస్ట్ పార్టీకి సంబంధించిన ప్రజాప్రతినిధులు బైకాట్ చేస్తే బిజెపి పార్టీకి సంబంధించిన వారు నో కాన్ఫిడెన్స్ మోషన్‌కు మద్దతు పలుకుతూ పి.వి.నరసింహారావు గారు తీసుకుంటూన్న ఆర్థిక సంస్కరణలకు వ్యతిరేకంగా వారు ఓటు వేయడం జరిగింది. కానీ, నేడు వాళ్లంతా పి.వి.నరసింహారావుగారు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల ద్వారా దేశం బాగుపడింది అని కీర్తించడం చాలా సంతోషం. మరొక్క విషయం ప్రత్యేకంగా చెప్పదలచుకున్నాను.

I would like to go on record and want to tell about my relationship with Late Sri P.V.Narasimha Rao garu. గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఆనాడు పి.వి.నరసింహారావుగారు తీసుకొచ్చిన భూసంస్కరణల వల్ల దాదాపు మూడు లక్షల పధ్నాలుగు వేల ఎకరాలను ఎస్.సి., ఎస్.టి, బడుగుబలహీన వర్గాల ప్రజలకు అందించడం జరిగింది. ఈ సంస్కరణల వల్ల అనేక మందికి లబ్ధి పొందే కార్యక్రమం చేసినప్పుడు మా నాన్నగారైన శ్రీపాదరావు గారు వారికి విధేయుడుగా ఈ సంస్కరణ తీసుకొస్తున్నప్పుడు వారికి సంబంధించిన వారికెవరికీ తెలియజేయకుండా ఉంటే వంగర, పి.వి. నరసింహారావుగారు హుస్నాబాద్ నియోజకవర్గంలోని వంగరా, బీమ్‌దేవర పల్లి మండలంలో ఇంతకు ముందు గౌరవ మంత్రి కేటీఆర్‌గారు

చెప్పినట్లు నాలుగు వందల ఎకరాలు వారు ప్రభుత్వానికి అందజేశారు. మా నాన్నగారు కూడా దాదాపు వంద ఎకరాలను భూసంస్కరణలో భాగంగానే తీసుకురావడం జరిగింది. పి.వి.నరసింహారావుగారికి మా కుటుంబానికి ఉన్న అనుబంధం చెబుతున్నాను. వారు ఎల్.ఎల్.బి. చదువుతున్న సందర్భంలో సుభాష్‌చంద్రబోస్‌గారితో పనిచేస్తూ ఉన్న మా నాయనమ్మగారి సోదరుడితో వారికి ఉన్న పరిచయం, వారికి ఉన్న అనుబంధాన్ని ప్రస్తావన చేస్తున్నాను. పి.వి. నరసింహారావుగారు మా కుటుంబానికి, మా ప్రాంత వాసులకు, మంథని ప్రజలకు రాజకీయ పునాదిగా నిలబడ్డారు. కాబట్టి మా నియోజకవర్గంలో కూడా శతజయంతోత్సవం అని కాకుండా సంవత్సరం తర్వాత కూడా దీర్ఘకాలికంగా అక్కడ ఉన్న రైతు సోదరులకు, మెట్ట ప్రాంతాలకు సంబంధించి కాళేశ్వరం నీళ్లను అందించడానికి లిఫ్ట్‌లను ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమంతోపాటు అక్కడ పెద్ద మెమోరియల్ ఏర్పాటు చేయాలని నేను గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతూ స్వాతంత్ర భారత చరిత్రలో మనం పి.వి.నరసింహారావు గారి లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకునే ప్రయత్నం చేయాలని కోరుతూ మరొక్కసారి గౌరవ సభాపతిగారికి నాకు మాట్లాడటానికి సమయం ఇచ్చినందకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్‌గౌడ్ (మహబూబ్‌నగర్):- అధ్యక్షా, పి.వి.నరసింహారావుగారు తెలంగాణ గడ్డలో పుట్టిన వ్యక్తి, పట్వారి నుంచి ప్రధానమంత్రి వరకు భారతదేశంలో అనేక సంస్కరణలు తెచ్చి దేశానికే వన్నెతెచ్చిన తెలంగాణ బిడ్డకు తగిన గౌరవం దక్కలేదు, కచ్చితంగా ఈ తెలంగాణ ప్రభుత్వంలో తెలంగాణ బిడ్డకు తగిన గౌరవం తెచ్చేలా చేస్తానని ప్రపంచ వ్యాప్తంగా ఆయన పేరు మీద అనేక ఉత్సవాలను జరుపుకుంటూ వారికి భారతరత్న ఇవ్వడంతోబాటు పార్లమెంట్‌లో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, సెంట్రల్ యూనివర్సిటీకి పి.వి. నరసింహారావుగారి పేరు పెట్టాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

దేశంలోనే ప్రధానమంత్రి పదవి అత్యుత్తమమైనది. ఢిల్లి పీఠాన్ని అధిష్టించారంటే దేశాన్ని పరిపాలించినట్లు, దేశానికి రాజులాగ అని చెప్పవచ్చు. అలాంటి స్థాయికి ఎదిగిన వ్యక్తి ఒకమైనారిటీ ప్రభుత్వాన్ని 5 సంవత్సరాలు తన బుజం మీద వేసుకుని ఆయనకున్న అపారమైన జ్ఞానంతో అనేక సంస్కరణలు తీసుకుని వచ్చి దేశంలోనే గొప్ప వ్యక్తిగా నిలిచారు. 1969వ సంవత్సరంలో తెలంగాణ ఉద్యమం చల్లారిన తర్వాత ఈ రాష్ట్రానికి ఎవరిని ముఖ్యమంత్రిని చేయాలనుకున్నప్పుడు ఆరోజుల్లో ఎంతో మంది నాయకులు ఉండేవారు, ఒక వివాదం లేని వ్యక్తి సమర్థుడు ఎవరని వెతికి పి.వి.నరసింహారావు గారిని ముఖ్యమంత్రిగా ఆనాడు చేయడం జరిగింది. ఆ తరువాత ఏం జరిగిందనేది అందరికీ తెలుసు. మరలా ఆ తరువాత రాజీవ్‌గాంధీగారు చనిపోయిన తర్వాత పి.వి.నరసింహారావుగారు ఆయన రాజకీయ జీవితం వదిలి ఉండాలనుకున్నప్పటికీ, దేశాన్ని ఎవరు పరిపాలిస్తారని వెతికి పి.వి.నరసింహారావు గారు మాత్రమే అప్పుడున్న పరిస్థితుల్లో దేశాన్ని పరిపాలించగలుగుతాడని నిర్ణయం తీసుకోవడం జరిగింది. వారు అప్పటికీ పార్లమెంటు సభ్యుడు కూడా కాదు. ప్రధానమంత్రి అయిన తర్వాత నంద్యాలలో అక్కడున్న గంగుల ప్రతాప్‌రెడ్డిగారిని రాజీనామా చేయించి మళ్లీ ఎంపీగా పోటీ చేయించి అప్పట్లో స్వర్గీయ ఎన్.టి.రామారావుగారు కూడా పి.వి. నరసింహారావుగారు తెలంగాణ బిడ్డ కాబట్టి ఆయన మీద పోటీగా ఎవర్ని నిలబడవద్దన్నాడు. ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతున్నా ఎవరూ సహించరు. తెలంగాణ ప్రాంతం అనేక ఉద్యమాలకు పుట్టినిల్లు. తెలంగాణ గడ్డ మీద పుట్టిన పి.వి.నరసింహారావుగారు ప్రధానమంత్రి పదవి వరకు ఎలాంటి మద్దతు లేకున్నా, మెజారిటీ లేకున్నా ఐదు సంవత్సరాలు పరిపాలన చేశారు. తెలంగాణ గడ్డలో పుట్టిన కేసీఆర్‌గారు తెలంగాణ రాష్ట్రం గురించి ప్రాణం సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన చరిత్రను మనం చూస్తూనే ఉన్నాము. గతంలో తెలంగాణలో ఎంతో మంది వైతాళికులు పుట్టి కనుమరుగైన చరిత్రను మనం చూశాము. ఇప్పడే గౌరవ ఐ.టి.శాఖ మంత్రి కేటీఆర్‌గారు కూడా అనేక మంది పేర్లను ప్రస్తావించారు.

12.20 మ. కుల, మత బేధాలు అనే తేడా లేకుండా ఎంతోమంది బడుగు బలహీన వర్గాలు, వైతాళికులకు సంబంధించిన అనేక ఉత్సవాలను ఈరోజు అధికారికంగా మనం జరుపుకుంటున్నాం. దేశాన్ని పరిపాలించిన పి.వి. నరసింహారావు గారిని ప్రపంచ దేశాలు తెలుసుకునేలా చేయాలని ఈరోజు ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తున్నారు. ఇతర దేశాలలో ఎన్ఆర్ఐలు కూడా ఘనంగా సభలు నిర్వహించుకుంటున్నారు. ఒక ప్రధానమంత్రి చనిపోయిన తర్వాత ఆయన గౌరవార్థం ఒక స్టాంపును విడుదల చేస్తారు. ఈ ప్రభుత్వం, ఆ ప్రభుత్వమని కాదు దేశాన్ని పరిపాలించిన అన్ని పార్టీలు పి.వి. నరసింహారావు గారికి తగిన గౌరవం ఇవ్వలేదు. ఆయన చరిత్రను బయటికి చెప్పలేదు. ఆయన చేసిన సంస్కరణలు ఎవరూ చేయలేదు. పి.వి. నరసింహారావు గారు పుట్టి పెరిగిన ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా చేయాలని ముఖ్యమంత్రి గారు నన్ను ఆ గ్రామానికి పంపించారు. నేను ఆ గ్రామానికి వెళ్లినప్పుడు అనేక విషయాలు ఆ గ్రామ ప్రజలు తెలియజేశారు. పట్వారీగా ఉన్న వారిని చూస్తే చాలా వరకు వ్యతిరేకత ఉంటుంది. ఆయ పట్వారీగా ఉన్నప్పుడు 830 ఎకరాలను ఆ గ్రామంలో ఉన్న పేదలకు ఇవ్వడం జరిగింది. కేసీఆర్ గారు ఎప్పుడైతే ముఖ్యమంత్రి అయ్యారో, నీరు, నిధులు, నియామకాలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు అయిపోయిన తర్వాత ఏదో ఒక రోజు పి.వి. నరసింహారావు గారికి గుర్తింపు తీసుకు వస్తారని మేము అనుకున్నాం. ఈరోజు అనుకున్న విధంగానే జరిగింది. కచ్చితంగా పి.వి. నరసింహారావు గారు పుట్టిన ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా చేస్తామన్నారు. కచ్చితంగా జరుగుతుందని ఆ గ్రామ ప్రజలు వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

పి.వి. నరసింహారావు గారు వాడిన ఒక ఎలక్ట్రానిక్ టైప్ రైటర్, ఒక ఎలక్ట్రానిక్ కంప్యూటర్ వస్తువులను నేను చూశాను. వాటి గురించి నేను అడిగితే, పి.వి. నరసింహారావు గారు అవి వాడేవారని ఆ గ్రామ ప్రజలు చెప్పారు. దాని గురించి ఒక చిన్న చరిత్ర కూడా చెప్పారు. రాజీవ్‌గాంధీ గారి దగ్గరకు పి.వి. నరసింహారావు గారు వెళ్లినప్పుడు అక్కడ ఉన్న కంప్యూటర్‌ను చూస్తుంటే, దీని గురించి మీకు తెలియదు, కొత్తతరం వారికి తెలుస్తుందని రాజీవ్‌గాంధీ గారు అన్నారు. ఆయన ఆ విషయాన్ని మనసులో పెట్టుకుని, హైదరాబాద్‌లో ఉన్న తన కుమార్తెకు ఫోన్ చేసి కంప్యూటర్ తీసుకుని ఢిల్లీకి రమ్మన్నాడు. ఆ తర్వాత పూర్తిగా మూడు నెలలు కంప్యూటర్ దగ్గర కూర్చుని దాని గురించి పూర్తిగా తెలుసుకుని రాజీవ్ గాంధీ గారికి దగ్గరకి వెళ్లి దాని గురించి చెబితే ఆయన ఆశ్చర్య పోయారు. అంటే, ఆయన అంత పట్టుదల కలిగిన వ్యక్తి. అన్ని భాషలను నేర్చుకున్నారు.

దేశ వ్యాప్తంగా బిసిలు ధర్నాలు చేస్తుంటే, ఒబిసి రిజర్వేషన్ తీసుకువచ్చారు. ఈరోజు చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. అనేక సంస్కరణలను పి.వి. నరసింహారావు గారు తీసుకువస్తే, ఈరోజు ముఖ్యమంత్రి గారు రైతుబంధు కార్యక్రమం ద్వారా వారిని బతికించే ప్రయత్నం చేస్తున్నారు. పి.వి. నరసింహారావు గారికి భారతరత్న బిరుదును ఇవ్వడమే కాదు, ఆయన పుట్టి పెరిగిన ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలి. దేశ వ్యాప్తంగా ఆయనకు అభిమానులు ఉన్నారు కాబట్టి అందరు వచ్చి ఆ పర్యాటక ప్రాంతాలను సందర్శించే విధంగా ఒక సర్యూట్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశాలిచ్చారు. ఒక సంవత్సరంలోపు ఆయన పుట్టి పెరిగిన ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా చేయడం జరుగుతుంది. అంతటి మహోన్నత వ్యక్తికి అరుదైన గౌరవం దక్కకపోయినా అన్ని రాష్ట్రాలు గర్వ పడేటట్లు చేసిన ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేస్తూ, ముగిస్తున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి (నిర్మల్) :- అధ్యక్షా, పి.వి. నరసింహారావు గారి యొక్క శత జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఈ సంవత్సరం కాలంపాటు వారి ఉత్సవాలను ఘనంగా దేశ విదేశాలలో నిర్వహించాలని ముఖ్యమంత్రి గారు రాజ్యసభ సభ్యులు కె.కేశవరావు గారి ఆధ్వర్యంలో కమిటీ కూడా వేయడం జరిగింది. అలాగే పి.వి. నరసింహారావు గారికి భారతరత్న పురస్కారం ప్రకటించాలని ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అందరూ కూడా సంతోషంగా బలపరిచారు. ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని

కేంద్రప్రభుత్వం కూడా ఆమోదించాలని కోరుకుంటున్నాం. 1991వ సంవత్సరంలో నేను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు పి.వి. నరసింహారావు గారితో సంబంధాలు ఉన్నాయి.

రాజీవ్‌గాంధీ గారు చనిపోయిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో జరిగిన రెండవ దఫా ఎన్నికలలో నేను, కేశపల్లి గంగారెడ్డి గారు ఇద్దరం టిడిపి నుండి గెలుపొందడం జరిగింది. పార్లమెంటు కొనసాగే క్రమంలో చాలా మంది వక్తలు చెప్పినట్లు వారికి పార్లమెంటులో సంఖ్యాబలం తక్కువగా ఉంది. ఆ సమయంలో టిడిపి నుంచి ఆరుగురు సభ్యులు, నలుగురు జెఎంఎం సభ్యులు ప్రధానమంత్రిగా తెలంగాణ వ్యక్తి పి.వి. నరసింహారావు గారు కరీంనగర్ జిల్లా వాసి అని మద్దతు ప్రకటించడం జరిగింది. ఆ తర్వాత 5 సంవత్సరాల కాలం నిరాటంకంగా పరిపాలన పూర్తి చేసుకోవడం జరిగింది. వారి కరీంనగర్ జిల్లా పక్కనే మా జిల్లా ఉంది. ఆ విధంగా ప్రధామంత్రిగా ఉన్నప్పుడు వారితో ఎన్నోసార్లు కలిసి, తెలంగాణ యాసలో మాట్లాడుతూ, అనేక విషయాలు ప్రస్తావనకు తీసుకురావడం జరిగింది. ఏదైతే గుస్సాపూర్ దగ్గర వరద కాలువ ఉందో, అక్కడ వారే స్వయంగా వచ్చి శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేయడం జరిగింది. ఆ కార్యక్రమంలో మేము కూడా పాల్గొనడం జరిగింది. పి.వి. నరసింహారావు గారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కూడా పని చేశారు. వారు మానవ వనరుల శాఖా మంత్రిగా ఉన్నప్పుడు నవోదయ విద్యాలయాలు నెలకొల్పడం వల్ల సిరిపూర్-కాగజ్‌నగర్‌లో ఉన్న విద్యార్థులకు, మన రాష్ట్రంలో ఉన్న విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకుని జీవితంలో పైకి రావడానికి మంచి అవకాశం లభించింది.

పి.వి. గారు 14 భాషలు మాట్లాడగలిగే కోవిదుడు. వారి అక్షరాభ్యాసం బాసర సరస్వతి అమ్మవారి క్షేత్రంలో జరిగింది. నేను ఒకరోజు వెళ్లి వారితో ఇలా అన్నాను. సార్, మీరు బాసరలో అక్షరాభ్యాసం చేయించుకున్నారు. కాబట్టి తప్పకుండా బాసరకు రావాలని నేను వారిని కోరాను. ఆ సమయంలో విజయభాస్కర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. వెంటనే వారికి ఫోన్ చేసి ఎంపి ఇంద్రకరణ్‌రెడ్డి గారు బాసరకు రమ్మని అంటున్నారు. అక్కడ నిర్మల్‌లో ఒక సభ ఏర్పాటు చేస్తారని చెబితే వారు ఒకపది, ఇరవై రోజుల్లో ప్రోగ్రాం ఏర్పాటు చేసుకుని బాసర క్షేత్రానికి రావడం జరిగింది. దాదాపు రెండు గంటలు అక్కడ కూర్చుని, అక్కడి స్థలాల గురించి చెబుతూ, మేము ఇక్కడ చదువుకున్నాం, ఇక్కడ కూర్చున్నాం అంటూ వారు తిరిగిన ప్రదేశాల గురించి, గెస్ట్‌హౌజ్‌ల గురించి చెప్పి సంతోషపడటం జరిగింది. నిర్మల్‌లో ఏర్పాటు చేసిన సభలో కూడా నాకు మాట్లాడే అవకాశం దక్కింది. పి.వి. నరసింహారావు గారి అంతిమ దశలో ఏ విధంగా అన్యాయం జరిగిందనేది ప్రతి ఒక్కరూ కూడా గమనించారు. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం వల్ల దేశవిదేశాల్లో ప్రతి ఒక్కరూ కూడా హర్షిస్తున్నారు. చనిపోయిన వ్యక్తిని మళ్లీ మనందరం కూడా జ్ఞాపకం చేసుకుని చర్చించుకునేలా చేశారు. ఈ విధంగా ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం చాలా గొప్ప విషయమని తెలియజేస్తూ, ఈ సందర్భంగా వారికి భారతరత్న పురస్కారం ఇవ్వాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్) :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను. మాజీ ప్రధానమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు గారి మరణానంతరం వారికి భారతరత్న బిరుదును ఇవ్వాలి. ఆయన మన జాతి బిడ్డ. ఆయన చేసిన సేవలకు గాను వారికి ఆ బిరుదును ఇవ్వాలని ఈ తీర్మానం ద్వారా ప్రతిపాదించడం జరిగింది. దీనికి నేను మద్దతు తెలుపుతున్నాను. పి.వి. నరసింహారావు గారు వెనకబడిన వర్గాల అభిమాని. నేను మొదటిసారి కాంగ్రెస్ పార్టీలో ఎంఎల్‌ఏగా గెలుపొందిన సమయంలో తెలుగుదేశం అధికారంలో ఉంది. పేదలకు ఇళ్లు కావాలంటే ఇచ్చే పరిస్థితి లేదు. నేను మొదటిసారి ఒక లేఖ రాసుకుని నేరుగా పి.వి. నరసింహారావుగారి దగ్గరకు వెళ్లాను. సార్, మా నియోజకవర్గంలో 40 శాతం గిరిజన బిడ్డలు, 14 శాతం ఎస్సీ బిడ్డలు ఉన్నారు. ఇందిరా ఆవాస్ యోజన పథకం క్రింద ఒక ఐదువేల ఇళ్లు మంజూరు చేయాలని దరఖాస్తు వారికి ఇవ్వడం జరిగింది. వెంటనే ఆయన కన్సిడర్ చేయమని

ఎండార్స్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ఒరిస్సా క్యాడర్‌కు చెందిన రూరల్ డెవలప్‌మెంట్ సెక్రటరీ జె.బి పట్నాయక్ గారి దగ్గరకి నేను వెళితే, తప్పక ఇస్తామని ఆయన ఒక మాట చెప్పారు. రాష్ట్రప్రభుత్వ వాటా క్రింద 20 శాతం ఇవ్వవలసి ఉంటుంది. కాబట్టి, ముందు మీ ముఖ్యమంత్రి గారి నుండి ఒక అంగీకార పత్రం తీసుకురమ్మని చెప్పారు. అప్పుడు నేను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని కలవడం జరిగింది. ఆయన రికమెండ్ చేయకపోవడం వల్ల ఆ ఇళ్లు రాలేదు.

12.30 మ. ఇకపోతే రెండవసారి నేను ఎన్నికల్లో పోటి చేయడానికి వారి దగ్గరకి వెళ్లాను. అప్పుడు మా నియోజకవర్గం జనరల్ అభ్యర్థికి కేటాయించబడింది కాబట్టి, చాలా పోటి ఉంది నాకు టికెట్ వచ్చే పరిస్థితి లేదు. దీపావళి పండుగనాడు నేనే స్వయంగా వెళ్లి వారిని ప్రత్యక్షంగా కలిశాను. అప్పుడు ఉన్న వారందరికి అల్పాహారం పెడుతున్నారు. వారితో ఇలా అన్నాను.... సార్ నేను మీకు తెలుసు, గిరిజన నాయకుడిని నాకు టికెట్ ఇవ్వాలని చెప్పి అడిగినప్పుడు తల పైకి కిందికి ఊపారు. పెద్ద పెద్ద వాళ్లు నీకు వ్యతిరేకంగా పైరవీలు చేస్తున్నారని, నీకు టికెట్ రాదని చాలా మంది చెప్పారు. నేను ఇంటికి వచ్చే సరికి టికెట్ వచ్చింది. వారు అటువంటి గొప్ప మహానుభావులు, వారు దేశానికి చేసిన సేవ చాలా ఉంది. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను, గతంలో అధికారంలో ఉన్న వారు ఎవ్వరు కూడా పీవీగారికి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేయలేదు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు శత జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా పీవీ నరసింహారావు గారి శత జయంతి ఉత్సవాలు జరపాలని నిర్ణయం తీసుకుని పది కోట్ల రూపాయలు కేటాయించి పీవీగారి ఉత్సవాలు జరుపుకోవడం చాలా గొప్ప విషయం. మన జాతి బిడ్డ, తెలంగాణ బిడ్డ, ప్రపంచంలోనే గొప్ప నాయకుడు, భారతదేశానికి ఎన్నో సంస్కరణలు తెచ్చిన వ్యక్తి పీవీ గారు. ఒకనాడు దిగుమతి చేసుకోవాలంటే విదేశీ మారక ద్రవ్యాలను లేని సందర్భంలో బంగారం తాకట్టు పెట్టి తెచ్చుకునే పరిస్థితి ఉంటే, సరళీకృత ఆర్థిక విధానం సంస్కరణలు తెచ్చి భారతదేశాన్ని ప్రపంచంలో తలెత్తుకుని తిరిగే పరిస్థితి కల్పించిన మహానాయకుడు పీవీ గారు. పీవీ నరసింహారావుగారి దహన సంస్కరణలు ఢిల్లీలో కుదరకపోతే హైదరాబాదులో చేసుకునే పరిస్థితి వచ్చింది. అటువంటి మన తెలుగు జాతి బిడ్డ, తెలంగాణ బిడ్డ శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని నిర్ణయం తీసుకోవడం కేసీఆర్‌గారి యొక్క గొప్పదనానికి నిదర్శనం. కాబట్టి, తమరి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్న శ్రీ పీవీ నరసింహారావు గారికి తప్పకుండా భారతరత్న ఇవ్వాలి, అది వారి బాధ్యత, అంతగొప్పనాయకుడు ఎవరూ లేరని నేను భావిస్తూ, ఈ తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

MR. SPEAKER:- Discussion on Resolution is over. Now the question is that :

"తెలంగాణ బిడ్డ, దక్షిణాదినుంచి తొలిసారి ప్రధాన మంత్రి పదవికి ఎన్నికైన రాజనీతిజ్ఞుడు, నూతన ఆర్థిక సంస్కరణల సారథి, అరుదైన దౌత్యనీతి కోవిదులు, బహుభాషానేత్త, దేశప్రగతికి ఉజ్వలమైన దారులు నిర్మించిన మహోన్నత దార్శనికుడు, భారత రాజకీయాలలో మేరునగధీరుడు, అసాధారణ ప్రజ్ఞాశాలి శ్రీ పాములపర్తి వెంకట నరసింహారావుగారికి మరణానంతరం భారతరత్న పురస్కారం ఆయన శతజయంతి ఉత్సవాల సందర్భంగా ప్రకటించాలని, పార్లమెంట్ ప్రాంగణంలో ఆ మహనీయుని విగ్రహాన్ని, చిత్తరువునూ ప్రతిష్టించాలనీ, హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయానికి పీవీ నరసింహారావుగారి పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నది."

(PAUSE)

The motion was carried and the Resolution was adopted Nem con.

MR. SPEAKER:- The House is adjourned to meet at 10.00 a.m. tomorrow ie., 9th September, 2020.

(Then the House adjourned at 12.33 PM to meet again at 10 a.m., on Wednesday, the 9th September, 2020)

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."